స్థాపితము 1926 రిజిస్టర్ నెం.ఎ.92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

నంపుటి 15 సంచిక 156 *** హైదరాబాద్ శనివారం 16-6-1962 *** 4 పేజీలు 7 నయాపైసలు

కుష్ఠువ్యాధిగల భిక్షుకుల తొలగింపు

హైదరాబాద్, జూన్ 15

అంట నగరాలలో వీధులలో తిరిగే కుష్ఠు వ్యాధిగల బిచ్చగాళ్ళ బాధను నివారించేందుకు లాలాపేటలోని మునిసిపల్ కుష్ఠు చికిత్స గృహములో వారిని చేర్చాలని నిర్ణయింపబడింది.

అయితే ఈ కుష్ఠు చికిత్సా గృహములో 800 పడకల వసతి మాత్రమే ఉన్నది. వీధులలో కాన్పించే కుష్ఠు వ్యాధిగల బిచ్చగాళ్ళు చాలామంది ఉన్నారు. కార్పొరేషన్ వరంగా నడచే ఈ గృహ వ్యయములో నగ భాగము రాష్ట్రప్రభుత్వము భరించ దలుస్తున్నది. దీనిపై సాలీనా లక్ష రూపాయల ఖర్చు కాగలదు.

బీదపిల్లలకు ఉచిత సెకండరీ విద్య

హైదరాబాద్, జూన్ 15

సాధారణ హైస్కూళ్ళలో చదవలేకపోతున్నవారు, హయ్యర్ సెకండరీ మల్టిలిటరీ స్కూళ్ళలో చదవలేకపోతున్నవారు ఎవరు బీద విద్యార్థులకు ఉచిత విద్యను గరిపే విషయమై ప్రభుత్వము అన్ని సెకండరీ స్కూళ్ళ అధికారులకు వ్రాసినది.

రు. 1200 కు మించని సంవత్సర ఆదాయముకల వ్యక్తుల పిల్లలు బీదపిల్లలుగా పరిగణింపబడుతారు. ఈ పథకానికయ్యే ఖర్చు వివరాల వివరాలు రూపొందిస్తున్నది.



ఈ నెల 15 వ తేదీన లేబర్ కమిషనర్ ఆఫీసులో రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఆంధ్రప్రదేశ్ లేబర్ ఆఫీసర్ల సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఉభయదేశాల సంప్రదింపులు

మంగళవారం నాటికి లావోస్ నూతన ప్రభుత్వం

వచ్చేనెలలో 14 రాజ్యాల జెనీవా సమావేశానికి సౌవన్న ఫౌమాతో ఏక ప్రతినిధి వర్గం హాజరు

జెనీవా, జూన్ 15

పశ్చిమలుగు రాజ్యాల లావోస్ సమావేశం జెనీవాలో వచ్చేనెలలో మొదటి వారంలోగాని అంతకన్న ముందేగాని ప్రారంభం కావచ్చునని తెలుస్తున్నది. ఇంకా వివరాలు అందే కొద్దానికి రాలేదట.

లావోస్ పరిష్కారానికి 14 రాజ్యాల జెనీవాసమావేశం పదాధికారుల ప్రారంభమైంది. లావోస్‌లో మిశ్రమప్రభుత్వ స్థాపన ప్రయత్నాల దృష్ట్యా వారుగు నెలల క్రితం సమావేశం నిలిచిపోయింది మళ్ళీ సమావేశాన్ని సవాధ్యక్ష రాజ్యాలు బ్రిటన్, రష్యాలు ఏర్పాటుచేయాలి.

లావోస్ ఒప్పందాలపై సంతకాలు చేయడానికి లావోస్ మిశ్రమప్రభుత్వ ప్రతిపాదిత ప్రధాని తటస్థ వర్గనాయకుడు అగు ప్రిన్స్ సౌవన్న ఫౌమా స్వయంగా లావోస్ ఏకైక ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించగలడు.

సోమవారం నాడు సౌవన్న ఫౌమా తనవర్గం మంత్రులతోపాటు వియంటైన్‌కు వెళ్ళి అక్కడ ప్రమాణాన్ని స్వీకరిస్తాడు. లువాంగ్ ప్రబాంగ్‌లో లావోస్ రాజు సావంగ్ వతానాను కలిసి నిన్ననే సౌవన్న ఫౌమా జియాంగ్ లువాంగ్‌కు చేరాడు. వచ్చే మంగళవారం నాటికల్లా నూతన మిశ్రమ ప్రభుత్వస్థాపన కార్యక్రమాలన్నీ పూర్తి చేయాలనుదిగా రాజు తనను కోరినట్లు సౌవన్న ఫౌమా తెలిపాడు.

సెనెగల్‌లో అగ్ని ప్రమాదం

27 గురిమృతి, 47 గురికిగాయాలు

డాకర్, జూన్ 15

తూర్పు సెనెగల్ లో పెద్దఅగ్నిప్రమాదంసంభవించి 27 గురు చనిపోయారనీ మరో అర్గురు తీవ్రంగా గాయపడ్డారనీ సెనెగల్ ఆరోగ్యమంత్రి సిసేడియా నిన్న వెల్లడించాడు

పేలుడు పదార్థాలవల్ల ఈ అగ్ని ప్రమాదం సంభవించిందట. మొత్తము గ్రామంలో 80 శాతం అగ్ని కాహుతైనదనీ ఏడైనా వాటాంబులవర్షం కురిసిందా అన్నట్లున్నదనీ ఆతడు తెలిపాడు

మరో 41 మంది కూడా గాయపడ్డారు.

హైదరాబాద్‌లోని పెస్ ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో అసిస్టెంట్ ఇన్‌ఫర్‌మేషన్ ఆఫీసర్‌గా శ్రీ వాణాని

సుబ్రహ్మణ్యంధ్యానే శ్రీ వేదుల రామశాస్త్రి పదవి స్వీకరించారు. శ్రీ సుబ్రహ్మణ్యం ఢిల్లీలోని ఎ.ఐ.ఆర్. వార్తావిభాగానికి బదిలీఅయ్యారు.

శాసన మండలికి ఎన్నికలు

కృష్ణా, నల్గొండ, కరీంనగర్ స్థానికాధికారుల నియోజకవర్గాల ఫలితాలు

హైదరాబాద్, జూన్ 15

గుడివాడ తాలూకాలోని జమీగూడెపల్లికి చెందిన శ్రీ కుతి-వల్లభ నేనికమలాకుమారి కృష్ణాజిల్లా స్థానికాధికారుల నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి ఎన్నికైనట్లు వేడుకపకటించబడింది శ్రీ కొల్లా వెంకయ్య (ఎం పి) రాజీనామావల్ల ఏర్పడిన ఖాళీకి యీమె ఎన్నికైంది

నల్గొండ స్థానికాధికారుల నియోజకవర్గం నుండి శ్రీ శంకరరావు ఎన్నికయ్యారు.

కరీంనగర్ స్థానికాధికారుల నియోజకవర్గం నుండి శ్రీ మర్రి చెన్నారెడ్డి ఎన్నికైనట్లు ప్రకటించబడింది.

జపానులో వర్షాలకు 8 మంది మృతి

1½ వేల ఇళ్లు నీటమునిగాయట

టోకియో, జూన్ 15

మధ్య పశ్చిమ, దక్షిణ జపాన్ ప్రాంతాల్లో జూన్ 9 నుండి 14వరకు కురిసిన భారీవర్షాలవల్ల 5 గురు చనిపోయారు; ముగ్గురు కనపించడంలేదు, మరో 18గురు గాయపడ్డారు మొత్తం 18 వేలఇళ్లు నీటమునిగి పోయాయని పోలీసు వర్గాలద్వారా తెలుపబడింది.

కార్మికులకు విద్యను బోధించే టీచర్లు

శిక్షణకు బొంబాయిలో కేంద్రసంస్థ ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 15

కార్మికులకు అవసరమైన విద్యను బోధించే టీచర్లకు శిక్షణఇచ్చేనిమిత్తం ఒక కేంద్రశిక్షణసంస్థను ప్రభుత్వము ఏర్పాటు చేయనున్నట్లు లోకసభలో కార్మికశాఖమంత్రి శ్రీ టి ఎల్. వాధ్వా తెలిపారు ఈ సంస్థ బొంబాయిలో ఏర్పాటవుతుందట. ఇంకా వివరాలు తయారుకాలేదు.

చైనాలో భారతసిబ్బంది పట్ల తీవ్ర నిర్బంధాలు

న్యూఢిల్లీ, జూన్ 15

చైనాలోని భారత రాయబార సిబ్బందిని చైనాకమ్యూనిస్టుప్రభుత్వం ఇబ్బందులకులోనుచేస్తూ వారిపై కఠిన నిబంధనలను నిఘాలను అమలుపరుస్తున్నట్లు తెలుస్తున్నది.

సాధారణంగా చైనా ప్రభుత్వం అన్నిదేశాల రాయబార సిబ్బందిపై నిబంధనలు ఉంచుతుందిగాని ఇండియా సిబ్బందిపట్ల అవి మరింత కఠినతరం చేయబడుతున్నాయి ఇక్కడి అధికారవర్గాలు చెబుతున్నాయి ఇటీవల చైనా ఒక ప్రకటనలో రాయబార సిబ్బందిపట్ల ఎట్టి కఠినవర్తనా తాము చూపడంలేదని తెలిపిందిగాని ఇక్కడికి చేరే వార్తలన్నీ తద్విరుద్ధంగానే ఉంటున్నాయి.

భారత ప్రతినిధులెవ్వరూ కూడా పెకింగ్ దాటిపోరాదని తీవ్రనిబంధనలు అమలుపరచబడుతున్నాయట పెకింగు దాటి 20 కిలోమీటర్లు అవతలకు ప్రత్యేకానుమతిలేదేపోరాదు. పరిశీలనాత్మకమయిన ఇబ్బందులవలన అనుమతి సాధారణంగా నిరాకరించబడుతూనే ఉంటుంది,

భారత సిబ్బందిని స్థానిక ప్రజలతో కలవనివ్వటంలేదటకూడా ఈసిబ్బంది గృహాల ద్వారాలవద్ద కాపలా ఉంచబడుతున్నదిఅధికారుల రాకపోకలపై గట్టినిఘా ఉంచారు.

టిబెట్‌లో కూడా ఇటువంటినిర్బంధాలే భారతాధికారులపట్ల అవలంబించబడుతున్నట్లు వార్తలు చేరాయి.

గుట్టకూలి నల్గురి మృతి

తక్షణమే ప్రకటించిన తల్లి, బిడ్డ కూడా

సూరత్, జూన్ 15

నిన్న బొగ్గుపర్వత ఒక గుట్ట కూలి పడగా దాక్రింద సమాధిఅయి ముగ్గురు మహిళలు, ఒక పసిబిడ్డ అన్నిరాచిన శిశువు చనిపోయారు. అరవై సంవత్సరాల ముసలిస్త్రీతోపాటు ముగ్గురు స్త్రీలు అక్కడ మట్టి తవ్వుతుండగా గుట్టకూలింది. అందులో ఒక మహిళ గర్భిణిగాఉండి అప్పుడే అక్కడే ప్రసవించింది. అప్పుట్టిన శిశువుకూడా గుట్ట క్రిందపడి చనిపోయింది.

భూమిశిస్తువాచ్చింపు ప్రతిపాదనపై విమర్శలు

బీద రైతాంగంపై ఇంకా భారం పెరుగుతుందని ప్రకటనలు

హైదరాబాదు, జూన్ 15

వ్యవసాయ పన్నును హెచ్చించే ప్రభుత్వ ప్రతిపాదన పరిణామ చర్య కాదని అఖిల భారత కిసాన్ సభ సంయుక్త కార్యదర్శి నేడు సూచించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమిశిస్తు హెచ్చింపదలుస్తూ ఉండటంపై వీరు వ్యాఖ్యానిస్తూ కాంగ్రెస్‌ను ప్రజలు తిరిగి అధికారంలోకి ఎన్నుకున్నందుకు పొందుతున్న ఫలమిదని ఎన్నికల సమయంలో ఒక్క కాంగ్రెస్ నాయకుడుగూడా శాస్త్రీయవ్యవసాయ పన్నును పెంచగలమని చెప్పలేదన్నారు. ప్రభుత్వం భూమిశిస్తు హెచ్చింపునకు తెలిపే కారణాలు గూడా సరైనవి కావు ఆంధ్ర రైతాంగము 75 శాతం బీదది. వారి ఆదాయము పొట్టో ప్రాణాన్ని నిలుపుకోడానికి చాలీచాలకుండా ఉన్నది. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెంగిన మాట నిజమైనా రైతుకు కావలసిన ఇతర వస్తువుల ధరలుగూడా అధికంగానే పెరిగాయి. అదీకాక రైతుకు పంటలపై తగు ధర లభించకుండా అతనిశ్రమ ఫలితాన్ని వ్యాపారస్తులు మధ్యదళారులే దోచుకుంటున్నారనే విషయం జగత్ప్రసిద్ధం. ఈవరకే శిస్తు స్థిరీకరణ స్థానిక సెస్సుల హెచ్చింపు తీరిభూములపై అదనపు పన్ను సర్‌చార్జి మొదలగు రూపాలలో వ్యవసాయ పన్నులు పెంచబడినవి! కావున ప్రభుత్వం తలపెట్టే క్రొత్త బిల్లును రైతులు వ్యతిరేకించాలని వీరు కోరారు

శ్రీ లోధి ప్రకటన.

తెలంగాణా మహాసభ అధ్యక్షులు గులాంమహ్మద్ ఖాన్ లోధి ప్రభుత్వం భూమిపన్నును పెంచనుండటం తీవ్రమైన విషయమన్నారు. తెలంగాణా రైతులు బీదవారని వారిపై ఈ పన్నులభారం హెచ్చించడం సరాదన్నారు తెలంగాణాలో ఆంధ్రప్రాంతం కన్నా ఖుష్కి భూములు ఎక్కువ. వీటిపై ఇంకా పన్నును పెంచనుండటం తగనిపని. తెలంగాణా శాసనసభ్యులంతా ఈ బిల్లును వ్యతిరేకించాలని శ్రీ లోధి కోరాడు.

ఆంధ్రజ్యోతి పెన్ వర్కర్లసమ్మె

హైదరాబాద్, జూన్ 15

విజయవాడనుండి వెలువడే ఆంధ్రజ్యోతి పత్రిక మేనేజిమెంటువారు పరిసర ప్రాంతాలనుండి కార్మికులదిగుమతి చేసుకొని పేపరు నడుపుతున్నారు. ఈ పత్రిక కార్మికుల సమ్మె కొనసాగుతూనే ఉన్నది

ఉత్తమ మార్గమని బ్రిటిష్ ప్రతినిధి వాదన

భద్రతామండలి సమావేశం మంగళవారానికి వాయిదా

న్యూయార్క్, జూన్ 15

కాశ్మీర్ సమస్యను చర్చించడానికి భద్రతామండలి నేడు 14-50 గంటలకు (జి. ఎం. టి.) సమావేశమైంది. యు. ఎస్. బ్రిటన్ కోమింటాంగ్ చైనా ప్రతినిధుల ప్రసంగాల విన్నతరువాత మండలి సమావేశం మంగళవారానికి వాయిదాపడింది.

పాక్ ప్రతినిధి జఫరుల్లా ఖాన్ భారత రక్షణమంత్రి కృష్ణమీనన్ గత మే 4వ తేదీన తమ వాదనల వినిపించిన తరువాత ఈ సమస్యపై భద్రతామండలి సమావేశమవడము ఇదే మొదటిసారి. మీనన్ న్యూయార్క్‌కు ఒకటి రెండు రోజులలో రాగలరని ఈ వివాదముపై జరిగే చర్చలో భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వము వహించగలడని అభిప్రాయపడుతున్నది. ఈ సమస్యపై భద్రతామండలిలోని అస్థిర సభ్యత్వ దేశాలు ఒకతీర్మానాన్ని రూపొందించడానికి కొంత ప్రయత్నము చేసినా ఇంతవరకు ఆప్రయత్నం ఒక కొలికికి రాలేదు.

నేటి మండలి సమావేశంలో తొలి వక్తగు యు.ఎస్. ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్ తన ప్రసంగంలో దాదాపు పాకిస్తాన్ నే బలపరచాడు. కాశ్మీర్ వివాదం రెండు దేశాల సంబంధాలనే కాక ఆ ఉపఖండంలో శాంతికి ప్రమాదము కల్గించేలా ఉన్నదని కావున మండలి సభ్యులు ఒక పరిష్కారాన్ని అన్వేషించాలని కోరాడు. ఇది పధ్నాలుగేళ్ళనుండి నలుగుతున్న వివాదమని 1948 ఆగస్టు మరియు 1949 జనవరిలో ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాల ఈవివాదపు రెండు పక్షాలు అంగీకరించి నిష్పక్షపాతీకరణ ప్రబిసైట్ ద్వారా ఆరాష్ట్ర భవిష్యత్తు నిర్ణయానికి అంగీకరించవని స్టీవెన్‌సన్ సూచించాడు. డాక్టర్ గ్రాహం కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి పెక్కు సలహాలు చేశాడని అతని సిఫారసుల ఒక పక్షం అంగీకరించలేకుండా పోయిందని సమితి పరిధిలోనే ఉన్నత స్థాయి సమావేశాన్ని ఈ వివాద పరిష్కారానికి జరుపాలని గ్రాహంసేనకు సూచించాడని స్టీవెన్‌సన్ తెలిపారు. ఆ అమెరికన్ ప్రతినిధి ఇంకా ఇలా తెలిపారు.

"ప్రసిడెంట్ కెన్నెడీ ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు యూజిన్ బ్లాక్ ఈవివాద పరిష్కారానికై మార్గాన్ని అన్వేషించాలని ఇండియా పాకిస్తాన్‌లకు ఒక సూచన చేసినా ఉభయ పక్షాలు దీనిని అంగీకరించలేదు. ఈ వివాద పరిష్కారానికి కృషి చేయవలసిన బాధ్యత మండలి సభ్యులపై కలదు"

బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ ఉభయ పక్షాలు సంప్రదించుకోడము ద్వారా ఈ వివాదాన్ని పరిష్కరించుకోవచ్చని తమ ప్రభుత్వము భావిస్తున్నదని తెలిపాడు. భద్రతామండలిగాని మరే సంస్థగాని ఒక పరిష్కారాన్ని సూచించి ఉభయ దేశాలు అమలుజరిపేలా కట్టడిచేసే స్థితిలో లేదని అంతమాత్రాన భద్రతామండలి ఈ సమస్యా పరిష్కార బాధ్యతను వదలుకోలేదని అన్నారు- భద్రతామండలి వివాద పరిష్కారానికి తోడ్పడవచ్చునని ప్రధాన పాత్ర వహించవచ్చునని తెలిపారు- ఈ వివాదంలో ఎవరిది తప్పు ఎవరిది కాదు అని విమర్శను చర్చించవలసిన పనిలేదని ఈ రెండు దేశాలు నిర్ధుష్టమైన వివాదమువలె దీనిని పరిష్కరించుకోవచ్చని సర్ పాట్రిక్ డీన్ అభిప్రాయపడినాడు-

తర్వాత కోమిన్‌టాంగ్ చైనా ప్రతినిధి యువిమ్యు నూట్లాడాడు- ఉభయదేశాలు ఈ వివాదాన్ని యుద్ధము ద్వారా పరిష్కరించుకోమని ప్రకటించడాన్ని హర్షించాడు.

కాంగ్రెసు నూతన కార్యవర్గం

నేడే సభ్యులపేర్ల ప్రకటన

న్యూఢిల్లీ జూన్ 15

పార్లమెంటులోని కాంగ్రెసు పార్టీ కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీసంజీవయ్యకు పార్లమెంటు భవనపులాన్స్‌లో విందు చేసింది దీనికి ప్రధాని నెహ్రూ కేంద్ర మంత్రిమండలి సభ్యులు హాజరయినారు.

శ్రీసంజీవయ్య కాంగ్రెసు నూతన కార్యవర్గము రేపు ప్రకటింపబడుతుందని తెలిపారు.

రు. 50 వేల మోసం

హైదరాబాద్, జూన్ 15

ఒక ముదుసలి స్త్రీని రు. 50 వేల మేరకు మోసపుచ్చిన మహమద్ షరీఫ్ అను వ్యక్తి మూడవ సిటీ మెజిస్ట్రేటుముందు హాజరయి రు. 500 జామీనతుపై విడుదల అయినాడు.

పరీదున్నీసా బేగం అను స్త్రీ బ్యాంకులో తనపేర జమకట్టుటనే రు. 50 వేలు ఇవ్వగా ఈతను తన పేరుకు బాకా తెరచాడని ఒక లేలాండ్ ట్రక్‌ను కొని అది మరొకరి పేర మార్చాడని తెలుస్తున్నది.

పాక్ సైనికుల కాల్పులు

పశ్చిమబెంగాల్‌కు వెళ్లుతున్న కాందిశీకులపై

మాల్దా, జూన్ 15

తూర్పు పాకిస్తాన్‌లోని రాజషాహి జిల్లానుండి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాజిల్లానిరాయేగ్రామానికి కొన్ని వందలమంది కాందిశీకులు తప్పించుకొని వస్తుండగా పాక్ సైనికులు కాల్పులు జరుపడముల్ల పదిమంది చనిపోయారు. 15 మంది గాయపడినారు. ఈనిరాయ్ గ్రామం ఇండియా పాకిస్తాన్ సరిహద్దులో ఉన్నది. తొమ్మిది శవాలు మాల్దాకు తేబడినవి.

ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి

న్యూఢిల్లీ, జూన్ 15

ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నిలువలు 1962 జూన్ 1 వ తేదీన రు. 18,75,854-78 లు వరకు ఉన్నది ఈ విషయము ప్రధానమంత్రి ఈ వేళ లోకసభలో శ్రీ హరివిష్ణు కామత్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానము ఇస్తూ తెలియచేశారు.

ఈ నిధి శాలూకు లెక్కలను ప్రతి సంవత్సరము పేరు పొందిన ఒక చార్టెడ్ అకౌంటెంట్ల సంస్థ తనిఖీ చేస్తుంది.

ఎకరానికి రు. 400 పన్ను!

హైదరాబాద్, జూన్ 15

ప్రభుత్వం స్థానికపన్నులు వగైరాలు కలుపుకొని ఎకరానికి రు. 60 వరకు మాత్రమే శిస్తు వసూలుచేయ దలచడం విజ్ఞతగా కాన్పించడంలేదని భూమిశిస్తు సంకలనం రు.400కు పెంచితే ఇంకాబాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వ భూమి శిస్తుహెచ్చింపు ప్రతిపాదనపై శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి, సుందరయ్య వ్యాఖ్యానించారు.

హైదరాబాద్ జిల్లాపునర్ నిర్మాణ ప్రతిపాదన

జంటనగరాలను వేరు చేయాలనే సంకల్పం

హైదరాబాద్, జూన్ 15

మెదక్ జిల్లాలోని సంగారెడ్డి జహీరాబాదు తాలూకాలను మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్ తాలూకాను చేర్చడము ద్వారా హైదరాబాదుజిల్లాను పునర్ నిర్మాణము చేయాలని రాష్ట్రప్రభుత్వము ఆలోచిస్తున్నది.

మద్రాసునగరాన్ని వేరుచేసి చెంగల్పట్ జిల్లాను రూపొందించినటులనే హయిద్రాబాదు, సికింద్రాబాదు జంటనగరాలు హయిద్రాబాదుజిల్లా పరిధిలో చేర్చబడవు.

ఈ విధంగా హైదరాబాదుజిల్లాకు ఒక సమగ్రస్వరూపము ఇవ్వబడి దీనికి వల్లభనగర్ జిల్లాఅని సర్దార్ పటేల్ పేరు పెట్టడము జరుగుతుంది మెదక్ జిల్లా పరిధిలో ఈ ప్రతిపాదనను ఇటీవల చర్చించింది గూడా. ఈ విధంగా రూపొందింపబడే హైదరాబాదు జిల్లాలో పదిలక్షల జనాభా ఉంటుంది- ఇప్పటి హైదరాబాదు జిల్లాకు వేరే జిల్లా కేంద్రస్థానము అంటూ లేదు- ఈ జిల్లా పూర్వము సరఫ్‌ఖాన్ ప్రాంతము కావున ఆర్థికముగా వెనుకబడి ఉన్నది- నీటి ఎనరు లేమి లేవు- వ్యవసాయ పరిస్థితులు అధ్వాన్నముగా ఉన్నాయి- ఈ జిల్లాలోని తాలూకా కేంద్రముల పరిస్థితి గూడా శోచనీయమేఅని సరిగా అభివృద్ధిపొందలేదు. ఎట్టి పరిశ్రమలు లేవు-

హైదరాబాదు, సికిందరాబాదు పట్టణాలు ఈజిల్లానుండి వేరుచేయబడి వాటికి వేరే కలక్టరేటు, వల్లభనగర్ జిల్లాకు వేరే కలక్టరేటు ఉండాలి. హైదరాబాదుజిల్లా కేంద్ర స్థానముగా బేగంపేట అభివృద్ధిపరచడం అవి రైలు రోడ్డు మార్గాలుగల కూడలి- బేగంపేటను హైదరాబాదు నగరము నుండి వేరుచేసి దీని జనాభా దృష్ట్యా ప్రత్యేక మున్సిపాలిటీగా చేయాలి-

ఇతర జిల్లా కేంద్రాలకు వలెనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు వగైరాల ఈ జిల్లాకు ప్రత్యేకముగా ఏర్పరచాలి.

తానేతొలిగి తిరిగితానే పట్టాలెక్కిన బోగీ!

కామరూప్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో ఒకరి మృతి, ముగ్గురికి గాయాలు

గోరఖ్‌పూర్, జూన్ 15

గత మంగళవారం సాయంత్రము కామరూప్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన ఒక బోగీ దానంతట అదే పట్టాలుతప్పి మళ్ళీ దానంతట అదే పట్టాలమీద నిలిచింది!

ఈ ప్రమాదంలో నల్గురు గాయపడ్డారు. ఈగాయపడినవారిలో ఒకరు తర్వాత చనిపోయారు.

కటిహార్ - బరౌనీ మెయిన్ లైన్ సెక్షన్‌పై కటారే, నౌగాఛీ స్టేషన్ల మధ్య యీ ప్రమాదం సంభవించింది.

ఈశాన్య రైల్వే ఒక ప్రకటనచేస్తూ కామరూప్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన చిట్టచివరి బోగీలోని వెనుకచక్రాలు వాటంతటఅవే పట్టాలుతప్పి మళ్ళీ వాటంతటఅవే పట్టాలపై నిలిచాయని తెలిపింది.

దేశవాళీ మందులకన్న దిగుమతిమందులేచవుక

లోకసభలో మంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, జూన్ 15

ఇతర దేశాలలోకన్న మన దేశములో యాంటిబయటిక్ డ్రగ్స్ ధరలు యెక్కువగానే ఉన్నాయనీ ప్రస్తుతం సాగుతున్న అధికోత్పత్తి ఫలితముగా ఆ ధరలు తగ్గుతాయనుకుంటున్నామనీ నేడు లోకసభలో పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కానుంగో చెప్పారు. ఈ అధిక ధరల విషయంలో అమెరికాలోని కెఫావర్ కమిటీ చేసిన ప్రకటనను గూడా ప్రభుత్వం గమనించిందన్నారు-

కొన్నిమందులు దేశంలో తయారయినవాటికన్న దిగుమతిచేసుకున్నవే చవుకగా లభిస్తున్నమాట నిజమేగాని ఇప్పుడిప్పుడే పారిశ్రామిక రంగంలో అడుగుపెట్టిన మనదేశాన్ని అధికంగా పారిశ్రామికమయమైనఅమెరికావంటి దేశాలతో పోల్చుకోడం అసంగతమని శ్రీ కానుంగో అన్నారు,

మందుల అధిక ధరలను గురించిన వారదాలు ఒక సాంకేతిక సంఘంచే విచారణలో ఉన్నాయని గూడా ఆయన చెప్పారు.

దాదాపు 8 కోట్లు పెట్టుబడితో భారతదేశంలో యిప్పుడు యాంటిబయటిక్ మందుల ఉత్పత్తి తలపెట్టబడిందనిగూడా ఈసందర్భంగాఆయన తెలిపారు.

మిగులు నీరు ఉంటే మద్రాసుకు ఇస్తాం

విద్యుచ్ఛక్తి సంప్రదింపులకు ఉభయ రాష్ట్రాల మంత్రులూ కలిస్తే చాలునని శ్రీ సంజీవరెడ్డి

మద్రాస్, జూన్ 15

ఆంధ్రప్రదేశ్ నదుల్లో మిగులునీరంటూ ఉంటే మద్రాసు అవసరాలకై ఇవ్వడానికి నిరాకరించడం జరగదని నేను ఇక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి నేటి ఉదయం మద్రాసువచ్చారు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి అయి నీటిని వెల్లూరు వరకూ తీసుకుపోయేట్లయితే ఆనీటిని మద్రాసువరకూ తరలించడానికి తీవ్రమైన ఇబ్బంది ఏమీ ఉండదని కూడా శ్రీ సంజీవరెడ్డి అన్నారు- సున్నితమైన ఇటువంటి సమస్యలను గురించి కృషిచేస్తున్నప్పుడు ఎంత తక్కువగా ప్రకటనలుచేస్తే అంతమంచిదని ఆయన అన్నారు-

రాష్ట్ర విభజన ఒప్పందం సందర్భముగా ఆంధ్రనుండి మద్రాసుకు ఇవ్వాల్సివస్తున్న 8500 కిలోవాట్ల విద్యుత్తును వదులుకుంటూ మరో 1500 కిలోవాట్లు విద్యుత్తు మద్రాసు నుండి ఇవ్వడానికి అంగీకారం జరిగినందున ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఏర్పడిన కొరత తీవ్రత తట్టుకోబడినట్లేనని శ్రీ సంజీవరెడ్డి తెలిపారు. మరో కొన్ని నెలలు పోతే ఆంధ్రప్రదేశ్‌కు మరో 10 వేల కిలోవాట్ల విద్యుత్తు కావాల్సివస్తుందనీ అప్పుడు తిరిగి కొరత ఎదురవుతుందనీ ఆయన చెప్పారు. నిజంగా మద్రాసుకు విద్యుచ్ఛక్తి మిగులుఉంటే ఆంధ్ర కివ్వడానికి నిరాకరణ జరుగదు. ఈ విషయంలో రెండుదేశాల మధ్య సంప్రదింపుల్లాగా తీవ్రంగా ఆలోచనలు సంప్రదింపులు అక్కరలేదు కొంతవిడివిడివా కొన్ని సంవత్సరాల క్రితం వరకూ ఈ రెండు రాష్ట్రాలూ ఒకేరాష్ట్రంగా ఉన్నవే అవసరమైతే ఆంధ్ర మంత్రి శ్రీ సుబ్బారెడ్డి మద్రాసుమంత్రి శ్రీ వెంకటాచిమన్‌ను కలిసి మాట్లాడవచ్చు అని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. కొత్తగూడెం థర్మల్ ప్లాంటు పూర్తయితే విద్యుత్తు ప్రాజెక్టులు నిర్మాణమైతే ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు కొరత తీరగలదని కూడా ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి మద్రాసులో రెండు గంటలుండి అక్కడనుండి తిరుపతి వెళ్ళారు.

ఖమ్మంజిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీ

శ్రీ ఇటికాల నీలకంఠరావు ఎన్నిక

(స్వ. వి)

ఖమ్మం, జూన్ 15

ఖమ్మంజిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీ అధ్యక్షులుగా శ్రీ ఇటికాల నీలకంఠరావు ఎన్నికైనారు.

జిల్లాసెంట్రల్ లైబ్రరీ కార్యాలయ భవనంలో 12వతేది సాయంత్రం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కాంసన్ రామకృష్ణయ్య అధ్వర్యంలో సమావేశం జరిగినది. మొత్తం పదొమ్మిది మంది సభ్యులలో 17 మంది పాల్గొన్నారు. శ్రీ ఇటికాల నీలకంఠరావు పేరును బయ్యారం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఉడుపుల గురువారెడ్డి ప్రతిపాదించగా మధిర తాలూకా కొర్లగూడెం గ్రామపంచాయతీ అధ్యక్షులు శ్రీ యాదాగిరి రంగారెడ్డి బలపరిచారు. శ్రీ యస్. ఉపేంద్రయ్య పేరును శ్రీ యస్. సూర్యప్రకాశరావు ప్రతిపాదించగా శ్రీ గెల్లా కేశవరావు బలపరిచారు. అనంతరం జరిగిన ఓటింగులో శ్రీ నీలకంఠరావుకు పది, శ్రీ ఉపేంద్రయ్యకు ఐదు ఓట్లు వచ్చాయి.

ప్రకటన

ఇంటి నెం. 18-5-678 నుండి 682 వరకు ముస్తయిదుపురాలో గల ఇల్లు శ్రీమతి గంగాభాయి భర్త చాందుమల్ స్వంత ఆస్తి నాకు అమ్ముటకు బయానా తీసికొని కరారునామా వ్రాసియిచ్చినది. సదరు నెంబర్లు గల ఇల్లు నేను కొనుటకు పరిశీలన చట్టరీత్యా పవిత్రమైన అభ్యంతరము ఉన్న 5 దినములలోగా వారి అభ్యంతరములు నాకు తెల్పగలరు గడువు దాటినట్లు చట్టరీత్యా రిజిష్ట్రీ చేయించుకొని ఇల్లు స్వాధీనపర్చుకోగలను. తర్వాత ఎవరి ఎట్టి జోక్యము చెల్లనేరదు.

ఇట్లు

మహేశ్వరం రాచప్ప వల్దు గౌరప్ప

సబ్జిమండి 13-4 504.

బాంబెమార్బుల్ & టైల్స్ మార్ట్

వ్యాపారస్తులు, కంట్రాక్టర్లు

ఈ క్రింది వాటిలో స్టాకిస్టులు గూడ

* మార్బుల్ (తెలుపు అడ్ రంగులవి)
* పాకాద్ రాళ్లు (కఠినమైనవి మరియు మనుపైనవి)
* మొసైక్ అండ్ గ్లేజ్డ్ టైల్
* రంగుల ఇస్మములు

5-2-997 నిజాంపాహిరోడ్, హైదరాబాద్.

నేటి రాత్రి

రాక్‌కమల్ కళామందిర్ వారి

శ్రీ

(టెక్నికలర్)

తా॥ కాంతారామ్, సంధ్య, భగవాన్.

జియా టాకీస్

మల్లేపల్లి.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Bahar)

18 వ సంయుక్త వారం!

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:

భీష్మ

రాహత్ మహల్

ముషీరాబాద్

విజయలక్ష్మి- ఆమీర్‌పేట్

ఆటలు: 2-30, 6-00, 9-30.

9 వ వారం:

మార్కండేయ- వరంగల్

శ్రీ వెంకటలక్ష్మి తీరందాజ్

ఖమ్మం కరీంనగర్

—పూర్ణా రిలీజ్.

శుభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ త్రయోదశి ఉ 8-29 అనూరాధ రా 1-59 ఉ॥ శే॥ 7-6 వరకు

(శాలివాహన శకము: 28-8 1884)

16 6-1962 శనివారము

"దోష మరసి కామంబును రోషంబును లేక తగిన రూపునఁ జేయుం బోషక మగు ధర్మమునకు వైషమ్య విహీనమైన వధము కుమారా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

16 జూన్ 1962

శని వారము

సమంజసమైన హెచ్చరిక

రెండు రోజుల క్రిందట లోక్ సభలో పలువురు సభ్యుల ప్రశ్నలకు సమాధానముగా దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ద్రవిడ మున్నేత్ర కజగం కార్యకలాపాల విషయమున కావించిన హెచ్చరిక మిక్కిలి సమంజసముగా నున్నది. ద్రవిడ మున్నేత్ర కజగం భారతరిపబ్లిక్ సమాఖ్యనుండి ద్రవిడ నాడును వేరుపరచి స్వతంత్ర భూభాగంగా యీ పొందించవలెనని చేయుచున్న ఆందోళన హద్దులను దాటి శ్రుతిమించి రాగాన పడినచో భారత ప్రభుత్వం సహించదనియు కఠినమైన చర్యలను గైకొనగలదనియు శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి హెచ్చరించినారు. ఇంతటి కఠినమైన హెచ్చరిక యిదివరకే జరగవలసి యుండెను. ఇప్పటికైనను ద్రవిడ మున్నేత్ర కజగం విచ్ఛిన్నకర ధోరణి ప్రమాదాన్ని భారత ప్రభుత్వం గుర్తించి సకాలంలో యిట్టి హెచ్చరికను చేసినందులకు దేశాభిమానం కలవారందరు సంతోషాన్ని ప్రకటించగలరు.

ప్రత్యేక ద్రవిడవాదు ఉద్యమ ప్రచారాన్ని ఉద్ధృతము చేయుటకు మున్నేత్ర కజగం ప్రయత్నించినపుడు భారత ప్రభుత్వం సహించదనియు, తీవ్రమైన చర్యలను తీసుకొన గలదనియు దేశీయ వ్యవహారాల మంత్రి స్పష్టపరచినారు. ఇప్పట్లో ద్రవిడ మున్నేత్ర కజగం కొనసాగించుచున్న విచ్ఛిన్నకర ఉద్యమాన్ని చట్టరీత్యా నేరముగా పరిగణించ వలయునన్న ఆలోచన భారత ప్రభుత్వానికి లేదని గూడ లాల్ బహాదుర్ శాస్త్రిగారు తెలిపినారు. పార్లమెంటులో అత్యధిక సంఖ్యాక సభ్యులు, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు భారతదేశాన్ని ముక్కలు చెక్కలుగా విభజించవలెననే వారి కార్యకలాపాలను చట్ట వ్యతిరేకమైన చర్యలుగా పేర్కొని భారతశిక్షాస్మృతిలో నేరము క్రింద పరిగణించవలెననే అభిప్రాయమును కలిగియున్నారు అయితే యీ దశలో ద్రవిడ మున్నేత్ర కజగాన్ని రాజకీయ స్థాయిలోనే యెదుర్కొనుటకు భారత ప్రభుత్వం ఉద్దేశించినట్లు దేశ వ్యవహారాల మంత్రి ప్రకటన వలన వెల్లడియగుచున్నది. ఒక విధముగా యిది సరియైన అభిప్రాయమే. కాని మరొక విధముగా ఆలోచించినచో ద్రవిడ మున్నేత్ర కజగంవంటి విచ్ఛిన్నకర శక్తులను అణచివేయవలసిన సమయము యిదివరకే మించిపోయిన దేమోనను అభిప్రాయము కలుగక తప్పదు.

స్వాతంత్ర్యము దొరికి పదిహేను సంవత్సరాలు గడచినప్పటికిని ద్రవిడ మున్నేత్ర కజగం వంటి విచ్ఛిన్నకర శక్తులకు మాత్రము జ్ఞానోదయము కలుగలేదు. ఇట్టి జాతీయ వ్యతిరేక సంస్థలు దినదినము ప్రబలమగుచున్న సూచనలు కనుపించుచున్నవి కాని విజ్ఞత, వివేకము గోచరమగుట లేదు. ఈ అసాంఘిక శక్తులను పరిస్థితులు విషమించకముందే నిర్దాక్షిణ్యముగా అణచివేయ వలసి యున్నది. ద్రవిడ మున్నేత్ర కజగం గడచిన యెన్నికలలో ముస్లింలీగ్ వంటి సంస్థతో చేతులు కలిపి రాజకీయ, ప్రజాస్వామిక వాతావరణమును కలుషిత మొనర్చినది. ఒకవైపున మనదేశము జాతీయ, అంతర్జాతీయ రంగాలయందు గడ్డు సమస్యలను యెదుర్కొనవలసి యుండగా మరొక వైపున ద్రవిడ మున్నేత్ర కజగం వంటి సంస్థలు విచ్చల విడిగా ప్రవర్తించుట క్షేమదాయకమైన విషయముకాదు. ప్రధాని శ్రీ నెహ్రూ యిటీవల వివరించినట్లు ద్రవిడ నాడు కోరిక అవాస్తవికమైనది, కృత్రిమమైనది. అర్థరహితమైన, అజ్ఞానజనితమైన యీ కోరికను మొగ్గలోనే త్రుంచివేసి తిరిగి యిట్టి విచ్ఛిన్నకర నినాదాలు దేశములో వినిపించకుండా భారత ప్రభుత్వం చట్టబద్ధంగా తగిన చర్యలను గైకొనగలదని ఆశించుచున్నాము.

మిగ్ విమానాల కొనుగోలు పరిశీలన

తమ రాయబారి ద్వారా అమెరికా తన అభిప్రాయాలు అందజేస్తున్నట్లు కెనెడీ

వాషింగ్టన్, జూన్ 15

రష్యా తయారుచేసిన మిగ్ జెట్ ఫైటర్ విమానాల్ని కొనడానికి భారత ప్రభుత్వం ఉద్యమిస్తున్న అంశం ప్రస్తుతం అమెరికా, తదితర దేశాల పరిశీలనలో ఉందనీ ఢిల్లీలోని అమెరికా రాయబారి గాల్‌బ్రేత్ పూర్తి నివేదికకై ఎదురు చూస్తున్నామనీ అమెరికా అధ్యక్షుడు కెనెడీ నిన్న అన్నాడు.

రష్యా నుండి మిగ్ విమానాల్ని భారతప్రభుత్వం కొనే విషయంలో అమెరికా ప్రభుత్వ అభిప్రాయాలను తమరాయబారి గాల్‌బ్రేత్ భారత ప్రభుత్వానికి వివరించగలడని కూడా ఆయన నిన్న విలేఖరుల గోష్ఠిలో అన్నాడు. ప్రస్తుతం గాల్‌బ్రేత్ అమెరికా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ వాషింగ్టన్‌లోనే ఉన్నాడు. త్వరలోనే అతడు ఇండియా వెళ్తాడనీ వెళ్ళినవెంటనే మిగ్ విమానాల కొనుగోలు వ్యవహారంపై తన సమగ్ర నివేదిక పంపిస్తాడనీ అమెరికా అభిప్రాయాలు ఇండియా ప్రభుత్వానికి తెలియజేస్తాడనీ కెనెడీ వివరించాడు.

అమెరికా-రష్యాల మధ్య సయోధ్య కుదరడానికి కూడా అది ప్రోత్సాహకరంకాగలదని కెనెడీ నిన్నటి పత్రికా గోష్ఠిలో అన్నాడు. లావోస్ పరిష్కారానికి యీవారంలో కుదిరిన ఒప్పందము సంతృప్తికరంగానే ఉన్నదనీ వాతావరణం మారినట్లు నమ్మడానికి వీలుకలుగుతున్నదనీ కూడా కెనెడీ అన్నాడు. లావోస్ మిశ్రమ ప్రభుత్వ మార్గం బెర్లిన్‌కు అనుసరింపదగినే అవకాశం ఉందా అన్న ప్రశ్నకాయన లేదని జవాబిచ్చాడు.

ఉభయ పక్షాలకూ సుహృద్భావం కుదిరితే అంతర్జాతీయ వివాదాలు చాలావరకూ పరిష్కార మౌతాయన్న అభిప్రాయం కెనెడీ వెల్లడించారు.

చైనాకు ఆహారం

కమ్యూనిస్టు చైనాలో ఆకలి బాధతో ఉన్న ప్రజలకు అమెరికా ఆహారం సప్లయిచేసే మాటేలేదని కూడా కెనెడీ తెలిపాడు. అమెరికా అంటేనే చైనా కమ్యూనిస్టులు మండిపోతున్నారనీ అమెరికా ఆహార సప్లయినిగురించి సూచనప్రాయంగా చైనా వారేమీ కోరడంలేదనీ కెనెడీ అన్నాడు.

అంతరిక్ష పరిశోధనలు

అంతరిక్ష పరిశోధనా వ్యవహారాల్లో అమెరికా అగ్రస్థానంలో ఉన్నట్లు తానంగీకరించడంలేదని కెనెడీ ప్రస్తావించాడు. అయినాము న్ముందు జరిగే ప్రయోగాలన్నీ ప్రయోజనాత్మకం కాగలవని ఆయన ఆశించారు. అమెరికా అంతరిక్ష పరిశోధనలన్నీ శాంతికి ఉద్దిష్టమైనవేనని నైనికశాఖ ప్రధాన బాధ్యతలు నిర్వహించవలసి ఉన్నప్పటికీ ముఖ్యంగా యీ ప్రయోగాలకు "వాసా" యే అధ్వర్యం వహిస్తుందనీ కెనెడీ తెలిపాడు.

లావోస్ ఒప్పందం

లావోస్ ఒప్పందం అమల్లోకి వస్తే

కరీంనగర్ జిల్లాపరిషత్తు భవనానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ నెల 10 వ తేదిన శంకుస్థాపనచేశారు- ఈచిత్రంలోసమాచార మంత్రి శ్రీ పి-వి- నరసింహారావు గూడా గలరు-

మంత్రి పదవులు స్వీకరించిన వారిపట్ల నిరసన

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలోని తూర్పు పాకిస్తాన్ సభ్యుల తీర్మానాలు

రావల్పిండి, జూన్ 15

తమ వర్గాన్ని సంప్రదించకుండానే అనుమతి పొందకుండానే కొందరు మంత్రిపదవుల్ని ఆమోదించినందుకు బుధవారంరాత్రి జరిగిన నేషనల్ అసెంబ్లీలోని తూర్పు పాకిస్థాన్ శాసన సభ్యుల సమావేశంలో తీవ్ర అసమ్మతి వ్యక్తపరుపబడింది

ఈ అసమ్మతిని తెలిపే తీర్మానము కూడాఆమోదించబడిందిగాని తూర్పు పాకిస్థాన్‌కు కనీసడిమాండ్లను సాధించడానికై యీ మంత్రులకు తగువ్యవధి ఇవ్వడానికి ఒక పదిహేను దినాలు ఈ తీర్మానం నిలవిఉంచబడింది.

ఈసమావేశానికిబదులుగుమంత్రులు కూడా హాజరయ్యారు గాని వారు సమావేశంలో పాల్గొంచబడిన తీర్మానాలతో సంబంధం పెట్టుకోలేదు. పాక్ విదేశాంగ మంత్రి మహ్మదలీ కూడా సమావేశానికి హాజరయ్యాడు. తరువాత విలేఖరులతో మాట్లాడుతూ యీ సమావేశం తీర్మానాలతో తనకేమీ సమ్మేయంలేదనీ కేవలం కొద్ది మంది మాత్రమే యీతీర్మానాలకు కారణభూతులనీ అన్నారు.

తీర్మానాన్ని 62 మందిబలపరిచారు. సమావేశానికి మొత్తం 78 మంది హాజరైనారు.

మంత్రిగా నియమింపబడినసభ్యుడు తన శాసన సభ్యత్వాన్ని వదులుకోవాలన్న రాజ్యాంగనిబంధనను తొలగిస్తూ అధ్యక్షుడుఉత్తర్వు చేయడంపట్లకూడా సమావేశం అసమ్మతి తెలిపింది.

జాతీయ అసెంబ్లీలోని తూర్పుపాకిస్థాన్ శాసన సభ్యుల సమావేశంలో యీదిగువ కనీసకోర్కెలు ఆమోదించబడ్డాయి.

పార్టీపదిక హక్కులు చట్టబద్ధము చేయబడాలి, విచారణ లేకుండానే నిర్బంధించరాదు, తక్షణమే రాజకీయ ఖైదీలందరి విడుదల. రాజకీయ పక్షాలను స్థాపించేహక్కు ఉండాలి, బడ్జెట్ ఇతర ఆర్థికబిల్లులు అసెంబ్లీలో ఆమోదించబడాలి. ఉభయ పాకిస్థాన్‌ల సమానాభివృద్ధికి ఏవైనా ఆటంకాలు ఉంటే తొలగించబడాలి. కార్మికులకు సమ్మెహక్కు ఉండాలి.

తూర్పుపాకిస్థాన్ శాసన సభ్యులను సంప్రదించనిదే తూర్పుపాకిస్థాన్ సభ్యుడెవడూ పదవుల్ని స్వీకరించరాదని కూడా సమావేశం తీర్మానించింది.

రష్యాకు సోవన్న ఫూమా అభినందనలు

మాస్కో, జూన్ 15

లావోస్‌లో శాంతి కాటస్థ్యాలను సాధించేందుకై తాము సాగించినఉద్యమం విజయవంతం కావడానికి రష్యా చేసిన సహాయానికి ప్రిన్స్ సోవన్న ఫూమా అభినందనలు తెలిపాడు.

రష్యా ప్రధాని కృశ్చేవ్ సందేశం అందగానే సోవన్న ఫూమా ఈ అభినందన ప్రకటన చేశాడు.

కొపలాదారులు లేని లెవెల్ క్రాసింగులు

దేశంలో 19 వేలున్నాయని

సానవాజ్ ఖాన్ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 15

దేశంలో కాపలాదారులులేకుండా ఉన్న లెవెల్ క్రాసింగులు 19 వేలు ఉన్నాయనీ వాటన్నింటికీ కాపలాదారుల్ని పెట్టాలంటే కొద్దిగా డబ్బు ఖర్చు అవుతుందనీ నేడు రాజ్యసభలో రైల్వేల ఉపమంత్రి సానవాజ్ ఖాన్ తెలిపారు.

తైపూర్ సమస్య కాపలాదారులేని లెవెల్ క్రాసింగ్ వద్దబస్సు-రైలు ఢీకొని 26 గురుమరణించిన సంఘటనపై ప్రశ్నల వందర్భంగా సానవాజ్ ఖాన్ యీ సమాచారం వెల్లడించారు. తైపూర్ సమీపాన లెవెల్ క్రాసింగ్‌కు మాత్రం కాపలాదారును నేడతామని (విచారణ జరిపిన అధికారి సిఫార్సు మేరకు) ఆయన అన్నారు.

జనసంఘ నాయకుడు శ్రీ ఎ. బి. వాజపేయి ప్రస్తుత రాజ్యసభా సమావేశకాలంలోనే రైలు ప్రమాదాల మీద చర్చ జరిపించాలని కోరగా అధ్యక్షుడు డా॥ జాకిర్ హుస్సేన్ ఆ విషయం పరిశీలించబడగలదన్నారు.

వేములవాడలో రవీంద్ర ప్రాచ్య కళాశాల

రవీంద్ర యువజన గ్రంథాలయ సందర్భంగా ప్రారంభం

వేములవాడ, జూన్

స్థానిక రవీంద్ర యువజనగ్రంథాలయం ప్రథమ వార్షికోత్సవము యీ నెల 8న జరిగినది.

శ్రీ వి. వెంకటరామారావు(లోకల్ లైబ్రరీ అథార్టీ అధ్యక్షులు) పతాకావిష్కరణ గావించారు. ఎన్. అప్పారావు (జిల్లా విద్యాశాఖాధికారి) గ్రంథాలయాధ్వర్యమున నడుపబడు రవీంద్ర ప్రాచ్య కళాశాలకు ప్రారంభోత్సవ మొనర్చినారు. శ్రీ వి. పాండురంగశర్మ ఉపన్యసించారు తరువాత శ్రీ వి. వెంకటరామారావు అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో అంచంటలక్ష్మి పతి మృతికి సంతాప తీర్మానంతో పాటు వివిధతీర్మానములు ఆమోదించబడినవి.

ఆ సాయంత్రంస్థానిక విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు జరిగినవి. గెలిచిన వారికి బహుమతులు పంచడం జరిగింది.

ఆ రాత్రివార్షిక సమావేశం జరిగింది- శ్రీ కొమరవెల్లి నారాయణస్వామి గారి పవ్వాసమిచ్చారు- శ్రీ పురాణం రామచంద్ర గ్రంథాలయ కార్యదర్శి గ్రంథాలయ నివేదికను సమర్పించారు.

శ్రీ ప్రతాప మృత్యుంజయం ప్రసంగించారు- సిమ్మట శ్రీ మామిడిపల్లి పాండురంగ అధ్యక్షతన కవిసభ సమ్మేళనంజరిగింది. దీనిలోవివిధప్రాంతాలకు చెందిన 30 మంది కవులు పాల్గొనారు.

ఆలనా పాలనాలేని ఆయిల్ ఇంజన్

నల్లగొండమునిసిపల్ ఆవరణలో

(మావిలేఖరి)

నల్లగొండ, జూన్ 15

నల్లగొండ మునిసిపాలిటీ ఆవరణలో ఒక ఆయిల్ ఇంజన్, ఒకడైనమోకొన్ని సంవత్సరాల తరబడి వర్షానికి తడుస్తూ ఎండకు ఎండుతూ ఆలనాపాలనాలేని పరిస్థితిలో పడివున్నవి- సుమారు పదివేల రూపాయల విలువగల ఈ యంత్రాలు పనికిరాకుండా పోయేపరిస్థితి ఏర్పడటం ప్రజల్లో విచారమవుతున్నది.

నార్కట్‌పల్లి బస్ డిపోలో కండక్టర్ల కొరత

నల్లగొండజిల్లాలోని నార్కట్‌పల్లి ఆర్. టి. సి. బస్‌డిపోలో కండక్టర్ల కొరత ఏర్పడి నిర్ణీత సమయాలలో బస్సులు ప్రయాణం చేయుటలేదని తెలియవచ్చినది. కండక్టరులేని కారణముగా 11వ తేదిన నల్లగొండ నుండి యాదగిరిపల్లికి వెళ్ళే బస్ దాదాపు రెండుగంటలు ఆలస్యముగా బయలుదేరింది.

ఢిల్లీ పేరిలుళ్ళ దర్యాప్తు

ఇతర రాష్ట్రాలకు కూడా అధికారులు పంపబడ్డారని

శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, జూన్ 15

ఢిల్లీలో జరుగుతున్న పేరిలుళ్ళను గురించి సమూలముగా దర్యాప్తుచేయడానికి అర్హులు సమర్థులయిన పోలీసు అధికారుల్ని ఇతర రాష్ట్రాలకు పంపామని నేడు లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

ఢిల్లీలోనిపహర్ బజార్‌లో 18నజరిగిన వాటుబాంబు పేరిలుడునుగురించి శ్రీ మణిరాం బగ్రి (సోషలిస్టు) ప్రభుత్వ దృష్టి వాకర్షిస్తూ ప్రతిపాదన తెచ్చారు.

ఈ పేరిలుళ్ళకు కారకులయిన వారుదేశానికిశత్రువులవంటి వారేనని శ్రీ నెహ్రూఅన్నారు.

ఈ పేరిలుళ్ళను నిరోధించడానికి ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకుంటున్నదని పలువురు ప్రశ్నించగా యీ విషయములో అప్పటికప్పుడు తీసుకొనే చర్యలు లాభించవనీ వివిధమతవర్గాల మధ్య శత్రుభావం పెంపుదలకు యీ పేరిలుడు చర్యలు ఉద్దిష్ట మవుతున్నాయన్నది నిస్సందేహమనీ ఇదంతా ఒక ముఠాకన్నట్లుందనీ వెనుకటిపేరిలుళ్ళ విషయమయి కొందరు అరెస్టయ్యారనీ శ్రీ నెహ్రూ వివరించారు.

ఒకవ్యక్తిని బాంబు పేరిలుచుండగానే పట్టుకున్నాడు, కాని అతనినుండి ఇతరవ్యక్తులను పట్టుకోడానికి అనువయిన సమాచారమేమీ రాలేదని ఆయనఅన్నారు.

మహారాష్ట్ర మంత్రివర్గం కోసం అయ్యేఖర్చు

సంయుక్త బొంబాయి రాష్ట్రములో ఖర్చుకన్న 8న్నర లక్షలెక్కువ

బొంబాయి, జూన్ 15

మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాలుగా విడిపోక మునుపు సంయుక్త బొంబాయి రాష్ట్రంలో ఉన్న మంత్రుల సంఖ్యకన్న ఇప్పుడొక్క మహారాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రుల సంఖ్యే ఎక్కువగా ఉన్నదని నేడు మహారాష్ట్ర అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయములో ముఖ్య మంత్రి శ్రీ చ్యవన్ చెప్పారు.

చివరి బొంబాయి రాష్ట్ర మంత్రివర్గంలో 15 గురు మంత్రులు 12 గురు డిప్యూటీ మంత్రులు ఉండగా ఇప్పటి మహారాష్ట్ర మంత్రివర్గంలో 17 గురు మంత్రులు, 14 గురు డిప్యూటీ మంత్రులు ఉన్నారు. మొదటి మహారాష్ట్ర మంత్రివర్గంలో యిప్పటికన్న ఒకమంత్రి తక్కువ ఉన్నారు. అప్పుడే వారిఖర్చు బొంబాయి మంత్రివర్గము ఖర్చుకన్న లక్షవరకూ ఎక్కువగా ఉండేది. ఈ సారి ఎన్నికల తర్వాత మంత్రులసంఖ్య ఎక్కువ కావడంతో యీ ఖర్చు యీ ఏడు 8.5 లక్షలు ఇంకా పెరుగవచ్చునని కూడా శ్రీ చ్యవన్ చెప్పారు.

మంత్రులు, డిప్యూటీ మంత్రులు, వారిసిబ్బంది, రక్షకుల వేతనాలు, అలవెన్సులకయి బొంబాయి రాష్ట్రప్రభుత్వం ఏటా రు- 1817741లు ఖర్చు చేయగా మొదటి మహారాష్ట్ర మంత్రిమండలికయి రు. 1447888 ఖర్చయినదనీ ఇప్పుడు రు- 1795854 ఖర్చు అంచనా వేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

రిజర్వు అడవుల్లోని కలప దొంగఅమ్మకం

పాల్వంచ-బయ్యారం ప్రాంతాల్లో కొందరి పట్టుబడి

(స్వ. వి)

ఖమ్మం, జూన్ 15

ఖమ్మంజిల్లా పాల్వంచ బయ్యారం రిజర్వు అడవుల ప్రాంతంలోని కలపను కొందరు దొంగతనంగా తీసుకొని వచ్చి ఇక్కడి కలప అడ్డీదారులకు అమ్ముతుండగా ఫారెస్టు డిపార్టుమెంటువారు పట్టుకొని చట్టబద్ధమైన చర్య గైకొంటున్నట్లు తెలుస్తున్నది. ఇంకా కొంత కలప పల్లె గ్రామాలలో రహస్యంగా వుంచినట్లుకూడా తెలియవస్తున్నది. దూలాలను కోతపెట్టుతున్న సందర్భంలోకూడా కొంతకలప పామానును అధికారులు పట్టుకున్నారట ఇలా దొంగతనంగా అమ్ముబడుతున్న కలపవిలువ లక్ష రూపాయలు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

దొంగసారాచేర వేతదారు అరెస్టు

హైదరాబాదు, జూన్ 15

ఎగ్జిబిషన్ గ్రౌండ్ల దాపులలో యివాళ మధ్యాహ్నం 2 మోటారు ట్యూబులనిండా దొంగసారాయిని కారులో తీసుకుపోతున్న సజ్జన్‌లాల్ అనేఒక దొంగసారా తరలింపుదారుని పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసులకు అందకుండా దొంగసారాయిని తరలించటంలో సజ్జన్‌లాల్ పేరుపొందాడని ఈ సందర్భములో యితడు అనేక పర్యాయంలు పోలీసులకు అందకుండా తప్పించుకొన్నాడని పోలీసువారి కథనం. సజ్జన్‌లాల్ మోటారులో దొంగసారాయిని యీరోజున తీసుకుపోతుండగా వానిని పోలీసు బలగము సైరెన్ వాన్ ద్వారా వెంబడించి పట్టుకొన్నది. ఈ పోలీసు బలగంలో యిన్‌స్పెక్టర్ శ్రీ పద్మారావు, సబ్ యిన్‌స్పెక్టర్లు కలరు- సజ్జన్‌లాల్ పోలీసులనుంచి తప్పించుకొన ప్రయత్నించినా పోలీసులు చాకచక్యంతో వానిని అరెస్టుచేయటం జరిగింది ఈ కేసులో పోలీసు దర్యాప్తు సాగుచున్నది.

ప్రతి ఆరు నెలలకు విధిగా పాము కాటు

23 వ సారి పాము కరచిన స్త్రీ

(మా విలేఖరి)

రేపల్లె, జూన్ 15

రేపల్లెలో శ్రీ జొన్నాపున్నయ్యగారి భార్య శ్రీమతి శశిరేఖమ్మను ప్రతి ఆరు మాసములకు పాము కాటు వేస్తున్నది తదుపరి మంత్రములవల్ల ఆమె మామూలు స్థితికి వస్తున్నది. ఇలా 22 సార్లు జరిగినది. జూన్ 12వ తేదిగి ఆరు మాసములు పూర్తి కాగా ఉదయం 6 గంటలకు 23వ సారి పాము కాటు వేసినది. శ్రీమతి శశిరేఖమ్మ వెంటనే మరుగులతో పడిపోయినమీదట శ్రీ పాముల బసవయ్యగారు మంత్రం వేయగా క్రమేణా మామూలు స్థితికి వచ్చినది. ఈమె వివాహము అయి 20 సం॥ లు అవుతుంది. ఇద్దరు సంతానం వున్నారు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి పూజలు చేసుకొంటూ వుంటారు.

హైదరాబాదు హిందీ ప్రచార సభ ప్రకటన

హైదరాబాదు, జూన్ 15

హిందీశిక్షక్, విద్వాన్, భూషణ్ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారిని నాంపల్లి స్టేషన్ రోడ్డులోని హిందీ భవన్ కార్యాలయానికి ఈనెల 15న రావలసిందని విడివిడిగా ఆహ్వానాలు పంపబడ్డాయి. ఈ ఆహ్వానాలు అందని వారు ఈ ప్రకటననే ఆహ్వానముగా గుర్తించి వెంటనే కార్యాలయానికి విచ్చేయవలసిందని హైదరాబాద్ హిందీ ప్రచార సభ విడుదలచేసిన ప్రకటనలో విజ్ఞప్తి చేయబడినది.

వైద్యుల్ని జాతీయంచేయాలి

డా॥ రాజబహద్దర్ గౌడ్ అభ్యర్థన

హైదరాబాదు, జూన్ 15

హైదరాబాద్, పూనా నగరాల్లోని సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా సిబ్బంది సంఘం 9 వ వార్షికోత్సవము నిన్న జరిగినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ బ్యాంకుసిబ్బంది ఫెడరేషన్ అధ్యక్షుడు డా॥ రాజబహద్దర్ గౌడ్ ప్రసంగిస్తూ దేశంలో బ్యాంకింగ్ పరిశ్రమను జాతీయీకరించాల్సిందిగా కోరారు

సమావేశాన్ని రాష్ట్రకార్మిక శాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రారంభించారు

ప్రైవేటు బ్యాంకులు అభివృద్ధి కార్యక్రమాలకై పెట్టుబడులు పెట్టడానికి వెనుకాడుతున్నాయనీ కాని మంచి లాభాలు వస్తాయనే ఉద్దేశంతో పెద్ద పెద్ద కంపెనీలకు సంస్థలకుమాత్రం పెద్దమొత్తాలను ఋణాలిస్తూనేఉన్నాయనీ డా॥ గౌడ్ అన్నారు. ప్రభుత్వ ఋణాలకు, చిన్నతరహాపరిశ్రమలకు, గ్రామీణ సహకార బ్యాంకులకు మాత్రం బ్యాంకులేమీ సాయపడడము లేదనీ ఆయన అన్నారు. లాభాలు వచ్చేకొలదీ యీప్రైవేటుబ్యాంకులు శాఖలు తెరుస్తున్నాయి. కాగా అవసరమైనచోట అవి శాఖలు తెరిచేట్లు రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహించాలని డా॥ రాజబహద్దర్ గౌడ్ కోరారు. బ్యాంకులు ఋణాలిచ్చే విధానాలపై రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కొంత కంట్రోలు ఉంచుకోవాలని ఆయన సూచించారు.

ఒక్క రాష్ట్రంలోని బ్యాంకులశాఖలన్నీ ఒకేపరిపాలనా యూనిట్ క్రిందికి వచ్చేట్లుచూస్తే బాగుంటుందని మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి తన ప్రారంభోపన్యాసంలో అన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (హైదరాబాద్) చీఫ్ ఏజంట్ వి. ఏ. ద్రవిడ కూడా ప్రసంగించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. కృష్ణన్ ధన్యవాదాలర్పించారు.

ములుగులో హైకో ఫాబ్రిక్స్ ఎంపోరియం

శ్రీ కృష్ణ ఎం. ఎల్. ప్రారంభోత్సవం

హైదరాబాదు జూన్ 15

హైదరాబాదు చేనేత కార్మిక సహకార సంస్థ వరంగల్ జిల్లాలోని ములుగు గ్రామంలో వెలయించిన హైదరాబాదు చేనేత వస్త్రవిక్రయశాలకు శ్రీ కృష్ణ ఎం ఎల్. ఎ యీ నెల 18వ ప్రారంభోత్సవం చేస్తూ సెన్సుపండ్‌స్కీములు అమలుపరచుటవల్ల చేనేత వస్త్ర పరిశ్రమ క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూమార్కెట్టులో విదేశీ వస్త్రముల పోటీని తట్టుకొనుటకు నాణ్యమైన వస్త్రము ను ఉత్పత్తి చేయాలని చేనేత కార్మికులకు హితవు చెప్పారు. చేనేత పరిశ్రమద్వారా తయారయ్యే వస్త్రములను ఖరీదు చేయుటద్వారా దానిని ప్రోత్సహించవలసిందని ఆయన సభలో విజ్ఞప్తి చేశారు.

హైద్రాబాద్ పాలిటెక్నిక్

రామంతపూర్ (అంబర్‌పేట ద్వారా) చాదర్‌ఘాట్ ఉప్పల్ రోడ్ పైన

హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్.

హైదరాబాద్ పాలిటెక్నిక్‌లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లలో డిప్లమా కోర్సుల ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తుఫారములు, ప్రాస్పెక్టసులు: 0-50, 0-50 చెల్లించి కార్యాలయపు వేళలలో పొందవచ్చును.

ప్రవేశమునకు విద్యాయోగ్యతలు:

గణితము ఐచ్ఛికంగా మెట్రిక్యులేషన్ లేక హెచ్. ఎస్. సి. లేక హెచ్. ఎస్. సి. (టెక్ని) లేక సమానమైన పరీక్ష ప్యాసయి అవసరమైన అప్షనల్ సబ్జెక్టులలో దిగువ నుదాహరించిన తనీసు శాతం మార్కులు పొందియుండవలెను.

(1) నిమ్నజాతులు, కొండతరగతుల అభ్యర్థులకు ... 40%
(2) వెనుకబడ్డ వర్గముల అభ్యర్థులకు ... 45%
(3) ఇతర అభ్యర్థులకు ... 50%

ప్రవేశమునకు అభ్యర్థులను ఎన్నిక చేయుటలో విభజింపబడిన కోర్సుల ప్రకారం ఇంజనీరింగు సబ్జెక్టులతో ఎస్. ఎస్. ఎల్. సి. లేక హెచ్. ఎస్. సి. (టెక్ని) పరీక్ష లేక ఇంజనీరింగ్ సబ్జెక్టులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు హైయ్యర్ సెకండరీ పరీక్ష ప్యాసయినా అభ్యర్థులకు కొంత ప్రాధాన్యత యివ్వబడును.

వయఃపరిమితి:

అభ్యర్థులు 1-7-62 కు 15 సం. నిండియు, 21 సంవత్సరము పూర్తి చేయక వుండవలెను. వెనుకబడ్డ తరగతులకు ఒక సంవత్సరం, నిమ్నజాతులు, కొండ తరగతుల అభ్యర్థులకు 3 సం॥ గరిష్ఠ వయఃపరిమితి సడలింపబడును.

అభ్యర్థులు తెలంగాణ నివాసులైవుండి హైదరాబాద్ జిల్లా లేక హైద్రాబాద్-సికింద్రాబాద్ నగరముల నివాసపు సర్టిఫికెట్ ను ఎమ్. ఎల్. ఎ లేక ఎమ్. ఎల్. సి నుండి పొంది యుండవలెను.

రిజిస్ట్రేషన్ రుసుము రు. 4/- లతో నిర్ణీతఫారములో దరఖాస్తులు 28-6-62 సా॥ 5-0 గం॥ లోపు కార్యాలయమునకు అందజేయవలెను. దిగువ నుదాహరించిన సర్టిఫికెట్ కాపీలు దరఖాస్తువెంట జతపరుచవలెను. ఒరిజినల్ సర్టిఫికెట్లు ప్రవేశపు సమయములో చూపించవలెను.

(1) టాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (2) మార్కుల మెమొరాండం
(3) నడవడి సర్టిఫికెట్ (4) నివాసపు సర్టిఫికెట్
(5) నిమ్నజాతులు, కొండతరగతులు, వెనుకబడ్డ తరగతులకు సంబంధించివుండేయెడల అట్టి సర్టిఫికెట్.

3 సంవత్సరముల కోర్సులో హైదరాబాద్ పాలిటెక్నిక్ విద్యార్థులకు దిగువ నుదాహరించిన స్కాలర్ షిప్పులు, బర్సరీలు యివ్వబడును.

ప్రతిది రు: 25/- నుండి రు: 15/- వరకు 6 మెరిట్ స్కాలర్ షిప్పులు
ప్రతిది రు: 56 లు కేంద్రప్రభుత్వపు 6 స్కాలర్ షిప్పులు:
ప్రతిది రు: 20/- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు 18 స్కాలర్ షిప్పులు.
ప్రతిది రు: 10/- చొప్పున 60 బర్సరీలు.

మొదటి తరగతిలో పరీక్ష ప్యాసయి మంచి యోగ్యతను నిర్వహించే వారికి ప్రతి సంవత్సరం 12 మాసములకు నెలకు రు: 56/- స్కాలర్ షిప్పులు యివ్వబడును.

ప్రిన్సిపాల్.

సెంట్రల్ రైల్వే
టెండరు నోటీసు

డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారికి క్రింద తెలుపబడిన పనులకొరకు సీల్డుటెండర్లు వేర్వేరుగా రేటుపత్రిక 6-7-1962 తేది సా॥ 18-00 గంటల వరకు అందునట్లు పంపవలెను.

వరుస నెం.	పని పేరు	అంచనా చేయబడిన వస్తువుల మొత్తం	డిపాజిట్టు చేయవలసిన ఎర్నెస్టు పైకం
1. (i)	విరూర్ స్టేషను ఆవరణలో 2" పరిమాణము గల చేతితోగాని లేక మిషనుతో గాని విరగగొట్టబడిన కంకర సప్లయి చేసి కుప్పవేయుట.	8,00,000 అడుగులు	రు. 1900/-
(ii)	విరూర్ స్టేషను ఆవరణలోని కంకర రాతిని HD/HOPPER రవాణా చేయు కంకర వ్యాగనులో నెక్కించుట.	8,00,000 అడుగులు	రు. 800/-
(i)	వానిక్‌ఖర్ స్టేషను ఆవరణములో 2" పరిమాణము గల చేతితో గాని లేక మిషనుతో గాని విరగగొట్టబడిన కంకర సప్లయి చేసి కుప్పవేయుట.	8,00,000 అడుగులు	రు. 1,900/-
(ii)	వానిక్‌ఖర్ రైల్వేస్టేషను ఆవరణలోని కంకర రాతిని HD/HOPPER రవాణా చేయు కంకర వ్యాగనులో నెక్కించుట.	8,00,000 అడుగులు	రు. 800/-

మిగతా వివరములు మరియు రు. 2/- (రెండు రూపాయలు) ఖరీదుచేయు టెండరుఫారములు డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారికార్యాలయము నుండి 18-6-1962 తేది సా॥ 18-00 గంటలకు లోపు గాని లేక అంతకుముందుగాని అందునట్లు పంపవలెను.

నల్గొండ జిల్లాలో కుటుంబ నియంత్రణ కేంద్రాలు

మరో 7 గ్రామాలలో యేర్పాటు

నల్లగొండ, జూన్ 15

నల్లగొండ జిల్లాలోని యీ క్రింది 7 గ్రామాలలో గ్రామీణ కుటుంబ నియంత్రణ చికిత్సా కేంద్రాలు నెలకొల్పి నిర్వహించవలసిందని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 7 గ్రామాల పేర్లు యీ దిగువ నీయబడినవి: పెద్దఊర, పాములపాడు, మర్రిగూడ, నర్కెకల్, పెనుపాడు, చౌటుప్పల గ్రామాలలోని ప్రజలకు వసతులు చేయుటకు శాశ్వతపద్ధతి కుటుంబ నియంత్రణ సాధన సామగ్రిని ఖరీదు చేయుటకు అవసరమయ్యే మొత్తం సొమ్ము కేటాయించబడినది.

హరిజన సంక్షేమం

షెడ్యూల్డు కులాలకు చెందిన విద్యార్థులకొరకు ప్రభుత్వం నెలకొల్పిన హాస్టళ్ళ నిర్వహణ సందర్భంలో వాటికి 4 మాసాలపాటు ఆర్థిక సహాయం చేయుటకు రూ. 89 వేలు రాష్ట్రప్రభుత్వం గ్రాంటును జిల్లాపరిషత్తుకు మంజూరు చేసింది. దీనితో పాటు వెనుకబడ్డ తరగతుల వారికి సౌకర్యాలు కల్పించుటకై రూ.1,640 లను ప్రభుత్వం యీ జిల్లాకు మంజూరు చేసింది.

సర్వేల్‌లో రూరల్ వర్క్‌షాపు

రూ 20 వేల ఖర్చుతో వడ్రంగం, కమ్మరం వృత్తులకు సంబంధించిన రూరల్ కమ్యూనిటీ వర్క్‌షాప్‌కు సంబంధించిన పథకాన్ని సర్వేల్ లో అమలు జరిపే ప్రతిపాదనను మునుగోడ్ పంచాయతీ సమితి ఆమోదించింది.

ఈ వర్క్‌షాప్‌లో వ్యవసాయోత్పత్తి కుపయోగపడే సాధన సామగ్రి తయారు చేయుటమే కాక వీటి తయారీకి సంబంధించిన శిక్షణ కూడా ఇవ్వబడుతుంది.

దుస్తుల ఉత్పత్తి కేంద్రం

మహిళలకు కుట్టుపని, అల్లికమొదలైన వాటిలో శిక్షణ యివ్వడానికై వారాయణపూర్‌లో మహిళలకొరకు దుస్తుల ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పుటకు మునుగోడ్ సమితినిశ్చయించింది.

ఖరీఫ్ ఉద్యమం

ప్రతి గ్రామీణస్థాయి కార్యకర్తకు చెందిన సర్కిల్‌లోని ప్రతి గ్రామంలోను ఖరీఫ్ ఉత్పత్తి ఉద్యమం నిర్వహించుటకు జిల్లా పరిషత్తు స్థాయీ సంఘం నిశ్చయించింది. ఈ ఉద్యమంలో పరి, జొన్న, మొక్కజొన్న మొదలైన వాటికి సంబంధించిన 62 ఖరీఫ్ సీజనల్ పంటలు చేరి వుంటాయి. సబ్సిడీపద్ధతులలో అధునాతన వ్యవసాయ సామగ్రి, పచ్చిఎరువులు అమ్మబడుతాయి.

మునుగోడు సమితిగ్రామాలలో పన్నుల వసూళ్ళు

గ్రామ పంచాయతీ పన్నులు వసూళ్ళకొరకు మునుగోడు పంచాయతీ సమితి ప్రత్యేక ఉద్యమాన్ని నిర్వహించుటవల్ల యింతవరకు రూ 14 వేలు మొత్తం వసూలు అయింది. సర్వేల్ గ్రామంలో పంచాయతీ పన్నులు నూటికి నూరుపాళ్ళు వసూలు అయ్యాయి.

.....

వర్కర్ టీచర్ల సంఘ నూతన కార్యవర్గం

హైదరాబాదు, జూన్ 15

వర్కర్ టీచర్ల సంఘ కార్యవర్గానికి యీనెల 10 న జరిగిన యెన్నికలలో సంస్థ అధ్యక్షులుగా శ్రీ ఎస్. కె. వి. గుప్త యెన్నికైనారు. కార్యవర్గానికి యీక్రిందివారు యెన్నికైనారు. ఉపాధ్యక్షులు శ్రీ రహీం లేగ్, ప్రధాన సంయుక్త కార్యదర్శులు. శ్రీయుతులు సయ్యద్ యాకూబ్ మహ్మద్ గౌస్, యం. మొహియుద్దీన్, టి. శేషాద్రి, పి. వీరేశం, సి. సత్యనారాయణ, కోశాధికారి, శ్రీ మైసయ్య, మరో 8 మంది సభ్యులుగా యెన్నికైనారు.

హైదరాబాదు-ఎ

17 జూన్ ఆదివారం

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని- 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీతశిక్షణ 7-30 అమరవాణి, 7-45 గో విందరావు దంతాలే: ఖయాల్ 8-00 ఆం-వా 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్క్ ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీతము, 8-45 పిల్లలకు పాటలు, 9-00 బంపోకేలియే, 9 30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రి అగర్, 1-00 రంగవల్లి, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం- పిల్లల కార్యక్రమము, 3-00 విజయవాడ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి వాసంత సమీరము, సంగీత రూపకము రచన: యు కృష్ణమూర్తి, లలిత్ సంగీత్, 7-00 తె-వా, 7-15 మజలే:ఆశాలతాకులకర్ణి, కె.ఎం.లేగ్, 7-30 వాద్యబృందము:నిలయవిద్వాంసులు, 8-00 చిత్రసీమ, 8-30 గోవిందరావు దంతాలే: ఖయాల్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి 8లే, 9-45 కైసుల్ అలేదీన్: ఘజల్, 10-00 గోవిందరావుదంతాలే ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవలె, 8-30 మాలతీ పద్మనాభరావు, 9-30 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతము- మధురమణి అయ్యర్, 2-30 హైద్రాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎవలె 6-15, గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-15 రాగలక్షణం: పూర్వి కల్యాణి ఉదాహరణాత్మక ప్రసంగము వింజమూరి వరదరాజ అయ్యంగార్, 9-30 హైద్రాబాద్ ఏ వలె. 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35భక్తి రంజని, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి భాగవతచంపు ఉదాహరణాత్మక ప్రసంగము డి. శేషగిరిరావు. 7-45 త్యాగరాజకృతి సమామ్నాయము డి. పశుపతి. 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాల వెల్లి పిల్లల కార్యక్రమము, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 పి.వి. మాలతి: వీణ, 1-00 మహారాజ్ హుసేన్ ఖాన్, 1-30 లలిత సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

3-00 హోవాణి బాల- నాటిక మరాటి మాతృక: చింతామణి యశ్వంత్- తెనుగు: వి. రాధాకృష్ణమూర్తి, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు 3-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, పరువాకపార్థమి జానపద గేయాలతో కూర్చిన రూపకం సమర్పణ:వ్రియాగ ప్రకటనలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. యయాతి చరిత్ర, పురాణకాలక్షేపము (భారతము నుంచి). వేలూరి సుబ్రహ్మణ్య శాస్త్రి, 7-30 కల్పలత, 8-00 బలిజేపల్లి రామకృష్ణ, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం, 9-30 ఢిల్లీనుండిరిలే, 9-45 గానసుధ, 10-00 వి.వి. మాలతి: వీణ. 10.30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

సోమవారంనాడు సమితిలో దక్షిణరొడీషియాపై చర్చ

న్యూయార్క్, జూన్ 15

ఐక్యరాజ్యసమితి సోమవారము నాడు సమావేశమై దక్షిణరొడీషియా సమస్యపై చర్చలుజరుపుతుంది. అసలు నిన్ననే ఆచర్చ జరుగవలసి ఉంది గాని ఆఖరు క్షణంలో ఒక బ్రిటిష్ ప్రతినిధి తప్పు మరెవరూహాజరుకాకపోవడంతో వాయిదాపేశారు.

ధరలు పెరిగినా రష్యా ప్రజలకు సంతోషమే!

మాంసం, వెన్నధరలు పెరగడానికి కారణాల వివరణ

మాస్కో, జూన్ 15

సోవియటు దేశంలో మాంసం, మాంసంతో తయారుచేసిన వస్తువులు, వెన్నధరలు పెంచబడ్డాయి. సమష్టి వ్యవసాయ క్షేత్రాలలోనూ, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలోనూ పశువుల పెంపకాన్ని అభివృద్ధి చేసేందుకు శాశ్వతాలికంగా యీ చర్యతీసుకొనబడుతున్నది.

పెట్టుబడిదారీ దేశాలలో వస్తువుల ధరలు ఎంతపెరిగినా అంతర్జాతీయముగా వ్యాఖ్యానాలు జరుగవు ఉదాహరణకు ఫ్రాన్సులో గత పదేళ్ళలో మాంసంధరలు 110 శాతం హెచ్చాయి. కాని, మాంసం, వెన్నధరలు హెచ్చింపబడ్డాయని జూన్ మొదటితేదీన సోవియటు ప్రభుత్వం ప్రకటించగానే ప్రపంచంలోని అనేక పత్రికలలో గగ్గోలు ప్రారంభమయింది.

కాబట్టి అసలువిషయం యేమిటో ఒకసారి పరిశీలిద్దాము. సోవియట్ రష్యాలో పారిశ్రామిక శాతివృద్ధితో సరిసమానమయిన స్థాయిలో వ్యవసాయాభివృద్ధిజరుగలేదని సోవియట్ నాయకులు చాలా కాలంక్రితమే తెలియజేశారు. ఈ పరిస్థితిని మార్చి వ్యవసాయాన్ని త్వరితగతిని అభివృద్ధి పర్చటానికి 1958 మొదలుకొని అనేక చర్యలు తీసుకొనబడ్డాయి.

ఈ చర్యలవల్ల ఫలితం కలిగింది. 1958-61 మధ్య మొత్తం వ్యవసాయాభివృద్ధి 60 శాతం హెచ్చింది. ఒక్కధాన్యపు వ్యవసాయంలో నేగాక, పశుప్రజననంలో కూడా గొప్ప విజయాలు సాధింపబడ్డాయి.

అయినప్పటికీ సోవియట్ దేశములో వ్యవసాయాభివృద్ధి అవసరమైనంతగా కొనసాగలేదు. సోవియటు దేశఆర్థికవిధానంతరవేగంతో అభివృద్ధి పొందుతున్నది జనాభా బాగా పెరుగుతున్నది- 1958-61లో జనాభా రెండుకోట్ల తొంభై లక్షలు పెరిగింది. గ్రామీణ ప్రాంతాల జనాభా రెండు కోట్ల ఎనభై లక్షలు పెరిగింది. ఇదే కాలములో శ్రామిక ప్రజల ధనాదాయం 4,200 కోట్ల రూబుళ్ళు అనగా 87 శాతం పెరిగింది.

పీటర్స్బిర్గ్ మూలముగా సోవియట్ కుటుంబాలు ఆహారంకోసమూ, గుడ్డల కోసమూ యెక్కువఖర్చు చేసుకొనగల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందువల్ల సహజంగానే మాంసం, మాంసంతో తయారయిన వస్తువులు వెన్న మొదలయిన వాటికి గిరాకీ యెక్కువవుతున్నది. 1959-61 మధ్య ప్రభుత్వ వ్యాపార సంస్థల ద్వారా మాంసం, మాంసముతో తయారయిన వస్తువుల అమ్మకం 1,75,7,000 టన్నుల నుండి 4,080,000 టన్నులకు పెరిగినది. పాలు, పాలతో తయారయిన వస్తువుల అమ్మకం 1,980,000 టన్నుల నుండి 9,998,000 టన్నులకూ, వెన్న అమ్మకం 880,000 టన్నుల నుండి 882,000 టన్నులవరకూ పెరిగింది.

అందువల్ల వ్యవసాయ, పశుప్రజననరంగాలు వేగంగా అభివృద్ధి చెందటం అత్యవసరమవుతున్నది. దానితోపాటు సమష్టి వ్యవసాయ క్షేత్రాలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు కేపిటల్ పెట్టుబడులను అధికంచేస్తున్నాయి.

వ్యవసాయ దినుసుల ధరలు పెంచటంద్వారా, సమష్టి, ప్రభుత్వ వ్యవసాయదార్లు కొనుక్కొనే పారిశ్రామికవస్తువులధరలనుతగ్గించటంద్వారా వ్యవసాయ రంగంలో పెట్టుబడులు హెచ్చేట్లు చేయబడుతుంది.

కాని యీ చర్యలతో సరిపోదని ప్రత్యక్ష పరిస్థితులవల్ల వ్యక్తమైంది. దేశములో పశుపోషణను యింకా వేగంగా పెంపొందజేయాలంటే గ్రామీణ ప్రాంతాలకు యింకా యెక్కువగా మొత్తాలను కేటాయించవలసిన అవసరం యేర్పడింది. ఆ మొత్తాలను యే విధంగా సాధించాలి అన్న సమస్య యేర్పడింది.

ప్రస్తుతపు అంతర్జాతీయ పరిస్థితులలో భారీపరిశ్రమలకు కేటాయించిన మొత్తాలనుండి గానీ, దేశ రక్షణకు కేటాయించిన మొత్తాల నుండి గానీ తీసివేసి నిధులతో సంకేటాయించటం అసాధ్యమైన విషయం, సోవియటు దేశ రక్షణ టుకరముగా ఉన్నదంటే ప్రపంచ శాంతికి రక్షణన్నమాట. అందువల్ల తమ దేశ రక్షణను బలహీనపర్చే చర్యను తీసుకోటానికి సోవియట్ ప్రజలకు వైముఖంగా హక్కులేదు. గృహనిర్మాణాన్ని తగ్గించటంద్వారాగానీ, సమష్టి వ్యవసాయ రైతుల ప్రతిఫలాన్ని తగ్గించటంద్వారాగానీ ఈ మొత్తాలను సేకరించటానికి వీల్లేదు.

సోవియట్ ప్రభుత్వం యీ విషయాలనన్నిటినీ దృష్టిలో ఉంచుకొనే ప్రశుప్రజననశాఖ ఉత్పత్తి చేసే వస్తువుల కొనుగోలు ధరలను 35 శాతము హెచ్చించటానికి. (నిజానికి ఈ ధరలు ఇంతవరకూ చాలా తక్కువగా ఉంటూ యీ శాఖకు నష్టంతెచ్చిపెడుతున్నాయి) మాంసం, మాంసముతో తయారయిన వస్తువుల ధరలను 90 శాతం, వెన్నధరను 25 శాతము హెచ్చించటానికి నిర్ణయించింది.

మాంసం, వెన్నధరలు పెరిగాయని సోవియటు ప్రజలు యే మాత్రమూ గాబరగోళ పడటంలేదు. "అవును కొంతకాలంవరకూ మేము ఈ వస్తువుల కోసం యెక్కువ చెల్లిస్తాము. అయినా, పశుపోషణశాఖ త్వరితగతిని అభివృద్ధి చెందుతుందనీ, మళ్ళీ యీ వస్తువులధరలు తగ్గుతాయనీ మాకు గట్టినమ్మకం" అని వారు అంటున్నారు.

ఋణాలు చెల్లించిన వారికి కూడా తిరిగి డిమాండ్ నోటీసు

(మా విలేఖరి)

నల్లగొండ, జూన్ 15

తకావీ బకాయి ఋణాలు చెల్లించి రశీదులుపొందిన వారికి తిరిగిడిమాండ్ నోటీసులు జారీ చెయ్యడం జరుగుతున్నదని దీనిపై ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారని తెలియవస్తున్నది.

నల్లగొండ తాలూకా చిట్యాల గ్రామ రైతు శ్రీ పసిగ సోమయ్య ప్రభుత్వం నుంచి కొంత ఋణాన్ని పొంది సుమారు ఒక సంవత్సరము తదుపరి మొత్తం ఋణాన్ని చెల్లగట్టి రశీదును కూడా పొంది ఉన్నారు. ఈ రశీదుపొంది దాదాపు 2 సంవత్సరములు కావచ్చినది. కాని నేడే అమలులోకి వచ్చిన ప్రత్యేక ఋణాల వసూళ్ళ పథకంలో తిరిగి ఆయనకుడిమాండ్ నోటీస్ జారీచేయబడినది.

మాధ్యమిక పాఠశాలల నిర్వహణ

సమితులభారం- చేయబడుతుందని రాష్ట్రప్రణాళికల మంత్రిప్రకటన

హైదరాబాద్, జూన్ 15

మాధ్యమిక పాఠశాలల నిర్వహణ బాధ్యతలు పంచాయతీ సమితులు అధీనము చేయబడుతాయని రాష్ట్రప్రణాళికలు పంచాయతీరాజ్ శాఖలమంత్రి డా॥ యం. చెన్నారెడ్డి నిన్న ఇక్కడ జిల్లాపరిషత్తు కార్యాలయంలో జరిగిన పంచాయతీ సమితుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు. పాఠశాలలను సమర్థతతో నిర్వహించుటకే సమితుల అధ్యక్షులు తగుశ్రద్ధతీసుకోగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారాయన. పాఠశాలలు తృప్తికరంగా పనిచేయుటకు ఆదనముగా 96 మంది ఉపాధ్యాయులు యీ సంవత్సరంలో నియమించబడతారని విద్యాశాఖ డైరెక్టర్ సమావేశంలో వెల్లడించారు. కొత్త పాఠశాలలు నెలకొల్పుటకు వివరాలతో కూడిన పథకాలతో ముందుకు రావాలని సమితులకు ఆయన విజ్ఞప్తి చేశారు. పంచాయతీ సమితుల అధ్యక్షులు తిరిగి యీనెల 28న సమావేశమవుతారు.

...—

రిఫరెండం పిమ్మట అల్జీరియా పరిగణన

లోకసభలో శ్రీ నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 15

వచ్చేనెలలో జరిగే రిఫరెండం ద్వారా అల్జీరియా స్వాతంత్ర్యము పొందిన తక్షణమే భారత ప్రభుత్వం అల్జీరియాను పరిగణించి రాయబార సంబంధాల నేర్పరచుకుంటుందని నేడు లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ తెలిపారు. ప్రస్తుతం ఫ్రెంచి, అల్జీరియన్ ప్రతినిధుల కార్యనిర్వాహక మండలి పాలనలో ఉన్నందున ఇప్పుడే అల్జీరియాను గుర్తించడానికి అంతర్జాతీయ చట్టం ప్రకారం ఇబ్బందులున్నట్లాయన తెలిపారు.

ఇజ్రాయిల్‌తో రాయబార సంబంధాలుంచుకోకపోవడాన్ని ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇజ్రాయిల్‌తో సంబంధాలు పెట్టుకోడంవల్ల పశ్చిమాసియా లో ఇండియా సాధించ దలిచిన ప్రయోజనాలకు ఎట్టిమేలూ కలుగబోదన్నారు.

"వైనాటు దే" పత్రికలప్రశుల్ని భారత ప్రభుత్వం స్వాధీన పరుచుకున్నందుకు వైనా ప్రభుత్వం నిరసన తెలిపిందనీ దాని ఆక్షేపణ పత్రము ఇప్పుడే ప్రభుత్వానికి చేరి పరిశీలనలో ఉందనీ విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు.

రష్యా వాదానికి రాజాజీ సమర్థన

అణ్వస్త్ర నిషేధ సమస్య

మద్రాసు, జూన్ 15

అణ్వస్త్రాలు నిర్మించగల పదేళ్ళ మయినా తనకున్న సాధనసంపత్తితోనే అణ్వస్త్ర ప్రయోగాలు జరిగినప్పటి నుండి సమాచారాన్ని సాధించుటకు గలదు కాబట్టి అంతర్జాతీయ తనఖీలోకే పాశ్చాత్య రాజ్యాల సూచన అంత బలమైనది కాదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీమాన్ రాజాజీ నేడు ప్రకటించారు. అంతర్జాతీయ తనఖీ పేరుతో పాశ్చాత్య రాజ్యాలు గూఢచారిచర్యలకు అవకాశం కోరుతున్నాయని రష్యా శంకించడం సరయినదే అనికూడా రాజాజీ అన్నారు.

పాశ్చాత్యరాజ్యాల తనఖీ ప్రతిపాదనవల్ల జెనీవాసమావేశంలో అణ్వస్త్ర నిషేధపు ఒప్పందం ఆలస్యమౌతున్నదని కూడా ఆయన అన్నారు.

ఈ సమస్యపై తమపాలోనిఇతర సభ్యులకు వేరే ఉద్దేశాలుండవచ్చునని కూడా రాజాజీ తెలిపారు.

రేపటినుండి ఢిల్లీతోజరిగేఅణ్వస్త్ర వ్యతిరేక సదస్సుకు తాను రాజాజీగా వెళుతున్నానుగాని స్వతంత్రపార్టీ తరపున వెళ్ళడంలేదన్నారు.

చర్చలకు నెదర్లాండ్స్ సిద్ధమే

అమెరికాలోని డచ్ రాయబారి ప్రకటన

న్యూయార్క్, జూన్ 15

అమెరికాలోని నెదర్లాండ్స్ రాయబారి జె.హెచ్. వాన్‌రాయిడెన్ గతరాత్రి అంస్టర్‌డాం నుండి విమానంలో న్యూయార్క్ చేరాడు. ఆయన విమానంనుండి దిగుతూనే విలేఖరులకు తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామనీ ఇండోనీషియా ప్రతినిధులు రావడమే తరవాయిఅని చెప్పాడు.

పశ్చిమ ఇరియన్ వివాదాన్ని గురించిన సంప్రదింపులకు వాన్‌రాయిడెన్‌ను నెదర్లాండ్స్ ప్రభుత్వం పిలిపించిఉంది- గతరాత్రి ఆయన చర్చలు ముగించుకొని తిరిగివచ్చాడు. సమావేశంజరిగితే చర్చలకు ఆటంకాలన్నీ అవే తొలగుతయని కూడా ఆశ పడన్నాడు.

జూన్ 13 న ఆకాశం ఎత్తుల్లో అమెరికా అణ్వస్త్రప్రయోగాలు

వాషింగ్‌టన్, జూన్ 15

పసిఫిక్ ప్రాంతంలోని జాన్‌స్టన్ దీవిలో జూన్ 18 న అమెరికా ఆకాశపు టెత్తుల్లో అణ్వస్త్ర ప్రయోగాన్ని జరుపుతుందని అణుశక్తికమిషన్ ప్రకటించింది.

4 వ మహత్తర వారం

కుటుంబములకు ఆహ్లాదకరమైన విశోదచిత్రం

విజయా వారి:

గుండమ్మ కథ

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

దర్శకత్వం: కె. కామేశ్వరరావు బి. ఏ.

నిర్మాతలు: నాగిరెడ్డి మరియు చక్రపాణి.

ప్రభాత్ - హైద్రాబాద్
అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 2.45, 6-15, 9-30.

ప్రభాత్ టాకీస్‌లో ఉ॥ 10-00 గం॥ నుండి మ॥ 12-00 గం॥ వరకు మరియు ఆటల సమయములందు అడ్వాన్సుబుకింగ్.

2 వ వారం:
రామా - వరంగల్
మోహన్ - నిజామాబాద్

—విజయ విడుదల.

8 వ సంయుక్త వారం

రాజశ్రీ ప్రొడక్షన్స్

ఆరతి

తా: అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, శశికళ.

రాయల్ - హైదరాబాద్
మినర్వా - సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15 మరియు 9-30.

మరియు
స్టేట్ - బోరంగాబాద్
తీరందాజ్ - గుల్బర్గా
దీపక్ - లాతూర్

నేడు 2-30, 6-00, 9-30 గంటలకు చూడండి.

జవహా పిక్చర్స్ వారి:

పరివర్తన

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, యన్. టి రామారావు, సావిత్రి, రమణారెడ్డి, బాలసరస్వతి.

సాగర్
హైదరాబాద్
[Bahar]

నేటి నుండి:

పట్టాభి పిక్చర్స్ వారి

దక్షయజ్ఞం

(తెలుగు)

తా: ఎన్.టి. రామారావు, దేవిక, ఎస్ వి. రంగారావు, కన్నాంబ, నాగయ్య, కాంతారావు, కృష్ణ, పద్మనాభం, రాజశ్రీ, మీనాకుమారి.

రీగల్ - ఖైరతాబాద్
శ్రీకాంత్ - బొల్లారమ్

ఆటలు: 2-30, 6-00, 9-30.

నేడు, రేపు

ఉ॥ 10-30 గం॥

ప్రత్యేక ఆటలు:

బలే రాముడు

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి మొ॥

సుభాష్ టాకీస్
ముషీరాబాద్

3 వ మహత్తర వారం

నిటీ పిక్చర్స్:

వహ్లా క్యా బాత్ హై

తా: సమ్మిళకపూర్, వీనారాయ్, నిమి, కె.ఎన్. సింగ్, అఖిలట్టాచార్య, మోహన్ ఛోటి, మాయతి.

నిర్మాత & దర్శకుడు: హరివాలియా
సంగీతం: రోషన్

ప్యాలెస్
హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు లక్ష్మి- వరంగల్

—రూపం పిక్చర్స్ విడుదల.

టెండరు నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విజయవాడ- డోర్ణకల్ డబ్లింగ్ డోర్ణకల్, సెంట్రల్ రైల్వే వారు ఈ క్రింద తెలుపబడిన పనులకొరకు సీల్డుటెండర్లు వేర్వేరుగా రేటుపత్రిక 6-7-1962 తేది సా॥ 15-00 గంటల వరకు అందునట్లు పంపవలసినదిగా కోరుచున్నారు.

వరుస నెం.	పని పేరు స్థలము	మొత్తము	ఖరీదు	ఎర్నెస్టు పైకము
1	డోర్ణకల్ - పావట్‌పల్లి స్టేషనుల మధ్య మైలురాళ్ల వద్ద 8" పరిమాణము గల చేతితో గాని లేక మిషనుతో గాని పరుగొట్టబడినగట్టి కంకరరాళ్లను, పన్నుతోసహా రైల్వే స్థలములో సప్లయిచేసి కుప్పవేయుట.	575,000 క్యూబిక్ అడుగులు	రు 123,50 /-	రు. 3170/-
2.	పైవిధముగా పావట్‌పల్లి- ఖమ్మమ్ స్టేషనుల మధ్య.	850,000 క్యూబిక్ అడుగులు	రు. 77,000/-	రు. 1980/-

షెడ్యూల్సు మొదల

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జూన్ 15

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు	
పాలకుర్రు బియ్యం	54.00 58.00
గుజ్జలు	59-50 61.00
నెం. 10 నెంబర్లు	61-00 67.00
దొడ్డు బియ్యం	47-00 51.00
గర్కులు	50-00 52.00
వానకాలాలు	54-00 57.00
బంగారు కీరాలు	64-00 67-00
గొట్టిబియ్యం	42-00 46-00
24 నెంబర్లు	65-00 67.00
ఎస్.కె. బియ్యం	63-00 65.00
కొత్త పాంబర్లు	78.00 98-00
పాత పాంబర్లు	89-00 92-00
కుసుమ బియ్యం	58-00 59-50
వచ్చుకొన్నలు	39-00 40-00
చట్టికొన్నలు	39-00 42 50
తెల్లకొన్నలు	46-00 49 75
పసుపు	106-00 108 00
కందులు పెద్దవి	51-00 53 50
కందులు చిన్నవి	46-00 48 05
మినుములు	75-00 80-50
సెనగలు	48-00 45-00
పెసలు	50.00 58-00
ఉలవలు	28-50 31-00
తెల్లం	42-00 50-00
మిరపకాయలు	159.00 218.00
చింతపండు	62-00 90-00
పుల్లిగడ్డ	14.00 18-00
యెల్లిగడ్డ	32-00 90-00
తెల్లనువ్వులు	110-00 125-00
అముదాలు	60-00 61-50
ధనియాలు	55.00 62-00
కుసుమలు	54 00 57-00
ఇలాతిపల్లు పెద్దది	100-00 101-00
ఇలాతిపల్లు సం 1	74 00 80- 0
జిన్నీ గోరుమలు	68-00 67 00
శర్బతి గోరుమలు	52.00 60-00
పత్తిగింజలు	15 00 4 -00
కందిపప్పు పెద్దది	70-00 72-00
కందిపప్పు చిన్నది.	62 00 64.00
సెనగపప్పు	53-00 56.00
మినుపపప్పు	108-00 110-00
పెసరపప్పు	70.00 72-00
పల్కుమూలె 10 కిలో	18-19 18-25
కల్నిపిండి	26.25 26-50

రాక పోకలు

ప్రధానికి మంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి జూన్ 16 వ తేదీ ఉదయము 8 గంటలకు గాంధీదూరుగు బయలుదేరివెళ్ళి ఆదేరోజు సాయి 8 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ఎక్సైజ్ మద్యనిషేధ శాఖల మంత్రి (శ్రీ) యం. ఆర్. అప్పారావు జూన్ 15 వ తేదీ ఉదయం 9 గంటలకు విజయవాడ నుంచి గుడివాడకు బయలుదేరి వెళ్ళారు.

దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి (శ్రీ) మతిటి యస్. సదాలక్ష్మి జూన్ 15 వ తేదీ ఉదయము 8 గంటలకు పరకాపూర్ బయలుదేరి వెళ్ళారు. ఆమె ఒంగోలు, తిరుపతి, గుంటూరులలోకూడా పర్యటించి 18 వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు హైదరాబాదు వస్తారు.

కొన్ని పంచాయతీ సమితుల అధ్యక్షుల ఎన్నిక

హైదరాబాద్, జూన్ 15

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరుపంచాయతీ సమితికి అధ్యక్షుడుగా (శ్రీ) కిసింగ్ ఎన్నికయ్యారు.

మరికొన్ని పంచాయతీ సమితుల అధ్యక్ష ఎన్నికల ఫలితాలు గూడా దిగువ ఇవ్వబడుతున్నాయి:

(శ్రీ) రాజారావు (పాతపట్నం), శాకర్లపూడి సత్యనారాయణ (లక్కవరపు కోట), ఆర్ ఎస్. పద్మనాభరాజు (పద్మనాభం), తిరుపతినాయుడు (కనిగిరి), లక్ష్మీనర్సయ్య(నర్సంపేట)

.....

అగర్తలా విమానాశ్రయం

జలమయం

కలకత్తా, జూన్ 15

నేడు భారీవర్షాలవల్ల అగర్తలలోని విమానాశ్రయం నీటముగిగి ఉన్నందున మూడు గంటల పాటు అక్కడ విమానాల రాకపోకలు నిలిపివేయబడ్డాయి.

——

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య

ఫోన్ నెం. 4890

హైదరాబాద్, జూన్ 14

బంగారం 10 గ్రాం	125.25
ఆర్నోక్ ఫిన్	125-50
వెండి	98.00
వెండి(100)	215-00
వెండి చిల్లర	2-25

శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రికి సన్మానం

షీల్డు బహూకరణ

గుంటూరు, జూన్ 15

ప్రముఖ రంగస్థల నటుడు (శ్రీ) ధూళిపాళ సీతారామశాస్త్రికి నిన్న ఉదయము యిక్కడ శేష్‌మహాల్‌లో ఘనసన్మానం జరిగింది. (శ్రీ) సీతారామశాస్త్రి నాటకరంగంలో గత రెండు దశాబ్దాలుగా చేస్తున్న కళాసేవను ప్రస్తుతిస్తూ పలువురు ఆయనకు లిఖితందన అందజేశారు సన్మానసభకు (శ్రీ) వి. రామస్వామి నాయుడు అధ్యక్షత వహించారు. (శ్రీ) తిరువళ్ళూరు సుబ్రహ్మణ్యం బృందం నాదస్వరంతోను, (శ్రీ) చొప్పల్లి సూర్యనారాయణ అవధానులు వేద ఆశీస్సులతోను సన్మానసభ ప్రారంభమైనది. ఆహ్వాన సంఘ కార్యదర్శి (శ్రీ) వి రామమోహనరావు ప్రముఖ కళాకారులు తదితర ప్రముఖులు సన్మాన సందర్భంలో పంపిన శుభాకాంక్షలను సభలో చదివారు.

ఆంధ్ర విజ్ఞాన లలితకళా పరిషత్తు కార్యదర్శి (శ్రీ) మందపాటి రామలింగేశ్వరరావు ముఖ్య అతిథి (శ్రీ) సీతారామశాస్త్రిని సభానందులకు పరిచయము చేశారు. ఆహ్వాన సంఘ అధ్యక్షులు (శ్రీ) జి. గోపాలం సభికులకు స్వాగతంచెప్పారు. (శ్రీయుతులు జూపూడి యజ్ఞనారాయణ, దేశరాజు హనుమంతరావు, పడాల కోటయ్యనాయుడు, వి. కె. విశ్వేశ్వరరావు, ముప్పన భీమారావు, యం. వెంకటరత్నం, మొదలైనవారు నాటకరంగంలో (శ్రీ) సీతారామశాస్త్రి చేసిన సేవను పేర్కొంటూ ఆయనను అభినందించారు. సన్మాన సంఘం తరపున (శ్రీ) ఆమరేంద్ర (శ్రీ) సీతారామశాస్త్రికి స్వాగతపత్రము సమర్పించారు. ఈ సందర్భములో శ్రీ శాస్త్రిగారికి శాలువలు సమర్పించిన వివిధ సాంస్కృతిక సంస్థలలో విజ్ఞాన వర్ధనీ పరిషత్తు, ఆంధ్రసంఘం, బాలానంద కేంద్రం, విశ్వకళాసమితి, ఆంధ్ర విజ్ఞాన లలితకళా పరిషత్తుదేరువున్నాయి. సన్మానసంఘం తరపున (శ్రీ) గోపాలం (శ్రీ) శాస్త్రికి బంగారు వెండి నగిషీలోకూడిన నటరాజ విగ్రహముగల షీల్డును మాతనవస్త్రాలను బహూకరించారు.

గుంటూరు పరిసరాలలో

సారాదాడులు

మద్యనిషేధశాఖ సబ్ ఇన్స్‌పెక్టర్ (శ్రీ) ఎస్. ఏ ఖాదర్ యీనెల 11 న ఓబుల నాయుడు పాలెం గ్రామానికి చెందిన గుట్టవద్ద దాడిజరిపి 4 వెల గ్యాలన్ల సారాపూటను, 20 గ్యాలన్ల కాపుసారాయిని సారా తయారు చేయు 70 పెట్ల సామగ్రిని స్వాధీనము చేసుకొన్నారు.

మద్యనిషేధ శాఖ సబ్ యిన్స్‌పెక్టర్ (శ్రీ) ఖాదర్ గుంటూరు నగరములో జరిపిన దాడిలో 61 మందిని అరెస్టుచేసి 26 గ్యాలనుల కాపుసారాయిని 2 వీరు సీసాలను కైవసం చేసుకొన్నారు.

జిల్లా హోమియో

వైద్యుల సంఘ కార్యవర్గం

గుంటూరు జిల్లా హోమియో వైద్యుల సంఘ కార్యవర్గానికి ఈనెల 11 న జరిగిన యెన్నికలలో (శ్రీ) కె. సూర్యనారాయణరావు నూతన అధ్యక్షులుగా యెన్నికైనారు. ఈ క్రిందివారు కార్యవర్గానికి యెన్నికైనారు. ఉపాధ్యక్షులు ఆర్. కె. రంగా, ప్రధాన కార్యదర్శి (శ్రీ) యం. వి. యల్ - వారాయణరావు, సంయుక్త కార్యదర్శి (శ్రీ) కె. ఎస్. ఎల్ - నరసింహారావు. సభ్యులు (శ్రీయుతులు వై. (శ్రీ)రాములు, వి. రామకృష్ణారావు, కె. వీరయ్య చౌదరి, ఎ. శేషాద్రి, ఎస్. కృష్ణమూర్తి, ఉపేంద్రరావు. సంస్థ ఎన్నికలకు ముందు సమావేశంలో డా॥ ఆచంట లక్ష్మీపతి, (శ్రీ) కె. వారాయణస్వామి మృతికి సంతాప తీర్మానములు చేయబడినవి. (శ్రీ) కె. సూర్యనారాయణరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

విద్యా విషయాల పరిశీలనకు స్థాయీ సంఘాలు

1963 ప్రథమార్థభాగంలో సమగ్ర నివేదిక సిద్ధం

న్యూఢిల్లీ, జూన్ 15

విద్యారంగంలో గతనదేళ్ల కార్యకలాపాలను సమీక్షించి, విశ్వవిద్యాలయాల విద్యా వ్యవహారాల కమిషన్ తన నివేదిక. సెకండరీ విద్యా సంఘం నివేదికలో సిఫార్సులు సక్రమంగా అమలు జరుగుతున్నదీ పరిశీలించడానికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ యిటీవల నెలకొల్పిన నాలుగు స్థాయీ సంఘాల నివేదిక 1963 ప్రథమార్థ భాగంలో సిద్ధంకాగలదని సారధ్యసంఘం తొలి సమావేశంలో నిన్న కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. యల్. శ్రీమాలి వెల్లడించారు. ఈ సమావేశానికి డాక్టర్ కె. యల్. శ్రీమాలి అధ్యక్షత వహించారు.

ప్రాథమిక, సెకండరీ, విశ్వవిద్యాలయ, సాంఘిక విద్యా దశలలో యీవుడు అఖిల భారత ప్రాతిపదికపై అభివృద్ధి ఏవిధంగా జరగాలన్నది కూడ ఆ సంఘం పరిశీలిస్తుంది. పైవాటుగు సంఘాలు 1938 మొదటి అర్ధభాగంలో నివేదికను సిద్ధంచేయడానికి దీర్ఘ కాలిక ప్రణాళిక విషయమై కూడ ఈ సంఘం చర్చించింది. సారధ్యసంఘం, పైనాలుగు సంఘాలు సమావేశ విధానాలు, సారధ్యసంఘం స్థాయీ సంఘాలు దేశంలో నాలుగైదు చోట్ల సమావేశాలు జరపవలసిన అవసరాన్ని కూడ ఈ సమావేశంలో చర్చించారు.

సారధ్యసంఘంలో నాలుగు స్థాయీ సంఘాల అధ్యక్షులూ వున్నారు వారి పేర్లు:-(శ్రీయు యస్. థెఐర్, ప్రాథమిక విద్యాసంఘం అధ్యక్షుడు ప్రొఫెసరు జి. సి. ఘటర్జీ; సెకండరీ విద్యా సంఘం అధ్యక్షుడు డాక్టర్ సి పి. రామస్వామిఅయ్యర్, విశ్వవిద్యాలయ విద్యా సంఘం అధ్యక్షుడు డాక్టర్ మోహన్ సింగ్ మెహతా సాంఘిక విద్యాసంఘం అధ్యక్షుడు డాక్టర్ డి యస్. కాథారి, విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు, కేంద్ర విద్యా శాఖ ఉపమంత్రి డి (శ్రీమతి సుందరం రామచంద్రన్, విద్యాశాఖ కార్యదర్శి (శ్రీ) పి. యన్. కిచ్లూ, సంయుక్త విద్యా సలహాదారు (శ్రీ) రాజాకాయ్ సింగ్, డాక్టర్ కె. యల్. శ్రీమాలి సారధ్యసంఘం అధ్యక్షులు.

...—

ఆత్మహత్యకు నిందితుని విఫల యత్నం

హైదరాబాద్, జూన్ 15

మెట్‌పల్లినుంచి యానాదికులానికి చెందిన పోలయ్య అనే వానిని మరో 30 మందిని ఒక కేసులో ప్రశ్నలు అడగటానికి పోలీసులు బస్సులో తీసుకుపోతుండగా దారిలో పోలయ్య గొంతుకోసుకొని ఆత్మహత్య చేసుకొనే అఘాయిత్యానికి పాల్పడ్డాడని కరీంనగర్ జిల్లా నుంచి యిక్కడి పోలీసు కేంద్రకార్యాలయానికి వార్త చేరింది.

పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన వార్తలో యీక్రింది వివరాలు పేర్కొనబడ్డాయి. ఈ యానాదులు తాము పాములను పట్టుకొని వాటి చర్మాలతో వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పారు. ఈ యానాది గుంపుపై పోలీసులకు అనుమానము కలిగి గుంటూరు జిల్లా పోలీసు అధికారులను విచారించగా యీ 40 మంది గుంటూరు జిల్లాకు చెందినవారని తేలింది ఈ గుంపులో కొంతమంది పాత నేరస్తులు కూడా వున్నారు. ఈనెల 12 న మెట్‌పల్లి పోలీసులు యీ 40 మంది యానాదులను విచారణ నిమిత్తము బస్సులో మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకు వస్తుండగా పోలయ్య తన గొంతు తాను కోసుకొని ఆత్మహత్య చేసుకొనుటకుసిద్ధమయ్యాడు. అయితే ఈ సంఘటనను పోలీసులు గమనించి వెంటనే వానిని చికిత్స నిమిత్తం జగిత్యాల ఆస్పత్రిలో చేర్చారు. జగిత్యాలలోని సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ పోలయ్యవద్ద మరణ వాఙ్మూలము తీసుకొన్నారు. పోలీసు అధికారులు పోలయ్యపై 309 ఐ. పి. సి. క్రింద కేసు రిజిష్టర్ చేశారు. కేసు దర్యాప్తు చురుకుగా సాగుచున్నది.

(ఎ ఎన్. ఎస్)

అణా నాణెములు, రాగి కానులు

హైదరాబాద్, జూన్ 15

తెల్లని నికెల్ అణాలు, రాగి కానులు (పావు అణా) చట్టబద్ధమైన నాణెములే; వీనిని కొన్ని స్థలాలలో వ్యాపారస్తులు తీసుకోవడం లేదని ప్రభుత్వానికి ఫిర్యాదులు వస్తున్నవి. ఈ నాణెముల వాడుకొనడములో ప్రజలకు ఏమైనా ఇబ్బందులున్న ఎడల వానిని ప్రభుత్వ ట్రెజరీలలోగాని సబ్ ట్రెజరీలలోగాని స్టేట్ బ్యాంకు బ్రాంచీలలోగాని మార్చుకొనవచ్చును.

—...

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, జూన్ 15

తెహాలిలోని ఓరియంట్ పవర్ ప్రెస్ యజమానులకు, పనివారలకు, బోనసు విషయములో యేర్పడిన వివాదాన్ని పరిష్కారార్థం గుంటూరు కార్మిక న్యాయస్థానానికి నివేదించారు.

కర్త హత్యకు ప్రియుని బంట్లు

5గురు పిల్లలతల్లి నగరపోలీసుచే అరెస్టు

హైదరాబాదు, జూన్ 15

కర్తను హత్యజేయుటకు యిద్దరు వ్యక్తులను పురమాయించిన లలితమ్మ అను హోటలు యజమాని భార్యను, ఆ ఇద్దరు వ్యక్తులను నగరపోలీసు నిన్న అరెస్టు చేసింది.

ఉస్మాన్‌గంజ్ నాంపల్లి సమీపములో నున్న ఒక హోటలు యజమాని చల్లా రామయ్య దగ్గర వంట పనివానిగా నున్న నాగయ్య అను నాతడు తన భార్యతో అక్రమ సంబంధము కలిగియున్నట్లు తెలిసి అతనిని ఉద్యోగము నుండి తొలగించాడట నాగయ్య బాలరాజు, మల్లయ్య అను నిద్దరిని మొన్నరాత్రి "లలితమ్మదగ్గరకు వెళ్ళి ఆమె చెప్పినట్లు చేయండి మీకు గొప్ప బహుమానము లభిస్తుంది" అని చెప్పి యింటికి పంపాడట. వారిద్దరు హోటలుపై దేయున్న యింటిలో లలితమ్మను కలిసి మాట్లాడుచుండగా రామయ్య అనుమానించి నిలదీసి అడుగగా తాము వచ్చిన కారణము తెలిపారట. అందుపై రామయ్య వెంటనే పోలీసుకు కబురుచేయగా పోలీసు ముగ్గురినీ అరెస్టు చేసింది. లలితమ్మ 5గురు పిల్లలతల్లి.

హిందూ మహాసముద్రం పై అణ్వస్త్రప్రయోగాల ప్రభావం

తరచుగా పరిశీలించబడినదని నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 15

పసిఫిక్ మహాసముద్రంలో ఫ్రాన్సు జరిపిన అణ్వస్త్ర ప్రయోగాల ఫలితంగా హిందూ మహాసముద్రంలో రేడియో ధార్మిక శక్తి ప్రభావం పడిందని సోవియట్ సముద్రశాస్త్రజ్ఞులు కనుగొన్నారని ఒక సోవియెట్ విజ్ఞాని, ప్రొఫెసర్ వ్లాడిమిర్ కోర్డు అన్నట్లు పత్రికలలో పడిన వార్త పరిశీలన దృష్టికి వచ్చిందని ప్రధాన మంత్రి యీవాళ లోకసభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పారు.

ట్రాంబేలోని అణుశక్తి సంస్థ హిందూ మహాసముద్రంలో ప్రత్యేక సర్వే జరిపించ లేదనీ, అయితే బొంబాయికి చుట్టుప్రక్కల అరేబియా సముద్రజలాలు అణ్వస్త్ర ప్రయోగాలవల్ల కలుషితమయ్యాయేమో తరచుగా పరిశీలించడమయిందనీ ప్రధాన మంత్రి అన్నారు. ఆ పరిశీలనల వలన ఆ జలాలలో సహజ సిద్ధమైన రేడియోధార్మిక పదార్థమూ అణ్వస్త్ర ప్రయోగాలవలన జనించే రేడియో ధార్మిక పదార్థమూ ఉన్నాయనితెలిసిందనీ, అయితే సహారా ఎడారిలో జరిగిన అణ్వస్త్ర ప్రయోగాలవల్ల యీ రేడియో ధార్మిక శక్తి పెచ్చులేదని కూడా ఆయన తెలియజేశారు.

——...

ప్రజాస్నేహ విశ్వవిద్యాలయం

శిక్షణ తరగతులలో

(శ్రీ) ఎ. ఎన్. (శ్రీ)రాములుకు

ప్రవేశం

న్యూఢిల్లీ, జూన్ 15

పాట్రిస్ లుమంబా పేరిట మాస్కోలో యేర్పాటు చేసిన ప్రజాస్నేహ విశ్వవిద్యాలయములో 1962-63 విద్యాసంవత్సరపు తరగతులకు హాజరయ్యేందుకు (శ్రీ) ఎ. ఎన్. (శ్రీ)రాములును ఎంచుకొన్నారు.

కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ యీ వ్యవహారాలను చూస్తోంది.

——

ఢాకాలో మొహర్రం ఘర్షణ

పోలీసులతోసహా

60 మందికి గాయాలు

ఢాకా, జూన్ 15

నిన్న మొహర్రం సందర్భముగా రెండు మొహర్రం ఊరేగింపు పార్టీలు ఘర్షణ పడటంలో దాదాపు 60మందికి గాయాలు తగిలినవని తెలుస్తున్నది. పోలీసులపై ఇటుక పెళ్లలు విసరబడినవి. పోలీసులలో 15మందికి గాయాలు తగిలినవి. పోలీసులు కాల్పులు జరిపినా ఎవరు చావలేదు.

——

నిజాం ధర్మనిధి సంస్థ

హైదరాబాద్, జూన్ 15

హైదరాబాదు ధర్మాదాయ నియమ నిబంధనలను అనుసరించి ధర్మాదాయ కమీషనరు హెచ్. ఇ. హెచ్. నిజాం ధర్మనిధి సంస్థ పేరును, ధర్మాదాయ పుస్తకములోనమోదుచేశారు.

ఇద్దరు రాజస్థాన్ పోలీసు ఉద్యోగులకు పోలీసు పతకాలు

రాష్ట్రపతి బహూకరణ

న్యూఢిల్లీ జూన్ 15

సాహసం ప్రదర్శించినందుకుగాను రాజస్థానుకు చెందిన ఇద్దరు పోలీసు ఉద్యోగులకు రాష్ట్రపతి పోలీసు పతకాలు బహూకరించారని భారత ప్రభుత్వ గెజెట్టులో ప్రకటించబడింది.

ఈ పతకాలు అజ్మీరులోని కేంద్ర రిజర్వు పోలీసు (ఎక్స్ రిజర్వుదళం)కు చెందిన కెమేదారు (శ్రీ)రామ్‌పాల్ గౌతమ్‌కు, పోలీసు కానిస్టేబుల్ (శ్రీ) ఉజ్జత్ సింగ్‌కు లభించాయి

వీరికి ఇచ్చిన ప్రశంసా పత్రంలో ఈ ఇద్దరు పోలీసు ఉద్యోగులు ఉత్సాహము ధైర్య సాహసాలు, విధ్యుక్త ధర్మమువట్ల అచంచల నైతికత్వరత ప్రదర్శించారని తెలియచేయబడింది. గత సంవత్సరము డిసెంబరు 4వ తేదీన క్వాస్పా కేంద్ర రిజర్వు పోలీసు స్టేషనుకు చెందిన కెమేదారు రామ్‌పాల్ గౌతం బందిపోటు దొంగలయిన షేక్ మహమ్మదు మనుష్యులలో ఇద్దరిని పట్టుకొని స్థానిక పోలీసులకు వప్పగించాడు. దాంతో బందిపోటు దొంగలకు ఉద్రేకము వచ్చి ప్రతీకారము చెయ్యడానికి వ్యూహము పన్నారు.

డిసెంబరు 7, 8 తేదీలలో ఈ బందిపోటు దొంగలు క్వాస్పాపోలీసు స్టేషనుపై దాడికి సన్నద్ధులయ్యారు. వారు వేసిన టార్చిలైట్లు చూచి కెమేదారు గౌతం షేక్ మహమ్మదు మనుష్యులే వచ్చి ఉంటారని అనుమానించి వెంటనే ఇతర పోలీసులను వెంటబెట్టుకొని దొంగలను వెంటాడాడు. బందిపోటు దొంగలకు పోలీసులకు తుపాకులతో జరిగిన పోరాటములో షేక్ మహ్మదుకు కుడిభుజముగా పేరుపొందిన వాదిర్ అలిని పోలీసు కానిస్టేబుల్ ఉజ్జత్ సింగ్ కాల్చి చంపాడు. అటు తర్వాత బందిపోటుదొంగలు కొన్ని ఆయుధాలను అక్కడ విడిచిపెట్టి పారిపోయారు.

కత్తిపోట్లు

హైదరాబాద్, జూన్ 15

ఎ. జి. ఆఫీసు సూపరింటెండెంట్ మీర్ దియానతలఅం నిన్న తమ ఇంట్లోని దురపోతుండగా ఎవరో పొట్టపై రెండుమార్లు బలంగా పొడిచారట. ఈతను ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చబడినాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక బిల్లుపై క్లాజువారీ చర్చ

న్యూఢిల్లీ, జూన్ 15

ఆర్థిక మంత్రి తన పద్దుల ప్రతిపాదన సమర్థించిన తర్వాత నేడు లోకసభ ఆర్థికబిల్లుకు సాముదాయక ఆమోదాన్ని తెలిపింది. ఈ బిల్లుపై క్లాజువారీ చర్చ రేపటినుండి జరుగుతుంది.

16 వ సంయుక్త వారం



కమల్ — హైదరాబాద్
రాజేశ్వర్ — సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
(శ్రీ) నివాస్ — వరంగల్
అశోక్ — నిజామాబాదు
(శ్రీ) ఫిలిమ్స్ విడుదల

"తప్పదు తప్పదు తప్పదులే తప్పదులే....
చమటతీసి పనిచేసే వారికి ఫలితం తప్పదులే!"
అంటూ - కొసరాజు వ్రాసిన సోషలిస్టు ప్రబోధం
ఇంకా మల్లాది, (శ్రీ)(శ్రీ), ఆరుద్ర రచించిన పాటలు
అశ్వత్థామ కుదిర్చిన బాణీలలో మధురంగా
వినాలంటే, నోరారా పాడుకోవాలంటే-

నవశక్తి ఫిలిమ్స్ వారి:

కలిమిలేములు

తప్పకుండా చూడాలి!!



దర్శకుడు: జి. రామినీడు.
(మా యింటి మహాలక్ష్మి ఫేమ్)
సంభాషణలు: గోపిచంద్.
నిర్మాత: జయదేవ్.
తారాగణం: వాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, జి. వరలక్ష్మి, రమణారెడ్డి, సురభి బాలసరస్వతి, పద్మనాభం, బాలకృష్ణ, ప్రభాకరరెడ్డి, మిక్కిలినేని, సి. యస్. ఆర్, ధూళిపాళ మొ॥
హిందీ తారలు:- "మిస్ మూముంతాజ్" సుందర నృత్యములు.

గురువారం 21-6-62 న విడుదల

సాగర్ — హైదరాబాద్
అజంతా — సికింద్రాబాద్
లక్ష్మి — వరంగల్
ప్రభాత్ — ఖమ్మంమెట్.
—వాణి రిలీజ్.

నేటి రాత్రి — నేటి రాత్రి

దక్షిణ భారతదేశపు మహోన్నత సంస్కృతి, సంగీత, నృత్య కళావైభవాలను చాటిచెప్పే మహత్తర చిత్రం.
దేవి ఫిలిమ్స్ వారి:

మురిపించేమువ్వలు

పూర్తి టెక్నికలర్ తెలుగు చిత్రం (లండన్)
నిర్మాత, దర్శకుడు: ఎమ్. వి. రామన్.
తారాగణం: సావిత్రి, జెమినీగణేశన్, కుచలకుమారి, కుమారి కమల, సారంగపాణి.

దీపక్ మహల్ — హైదరాబాద్
చిత్రా — సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥
—నవయుగ విడుదల.

Edited Printed and Published by N Narotham Reddy M.A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad A P

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/-

ఒక పత్రిక వెల 7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు, ముషీరాబాద్ హైదరాబాద్ కార్యాలయమునకు 17-7-62 తేది సా॥ 3-0 గంటలకు చేరునట్లుగా సీలు వేయబడిన టెండర్లు వేరువేరుగా యీ దిగువ సుదహరించిన పనులకై కోరబడుచున్నవి. టెండర్లు ఆ రోజునే సా॥ 3-30 గంటలకు తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు పద్ధతి	పని యొక్క సుమారు విలువ	టెండరు షెడ్యూలు వెల	డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్టు పైకము	టెండరు షెడ్యూల్ ప్రకారము సప్లయి చేయబడు తేది
1	2	3	4	5	6	7
			రు.	రు.	రు.	
1.	హనుమకొండలో 2 గదుల 10 నివాస గృహములను నిర్మించుటకు.	K-2	58,585	5-00	1,988	20-6-62
2.	కొత్తగూడెంలో 2 గదుల, 10 నివాస గృహములను నిర్మించుటకు.	K-2	56,857	5-00	1,403	20-6-62
3.	నార్కట్‌పల్లిలో 2 గదుల 6 నివాస గృహములను నిర్మించుటకు.	K-2	31,751	5-00	794	20-6-62

రిజిష్టరు చేయబడని కంట్రాక్టర్లుకూడా తమ యొక్క సాల్వెన్సీ, ఆదాయపు పన్ను మరియు అనుభవ పత్రములను దాఖలుచేసి పనులు మొదలుపెట్టులోపల రిజిష్టరు చేసుకొను పక్షములో తమ టెండర్లను దాఖలు చేయవచ్చును.

టెండరు షెడ్యూల్సు రు. 5/- రొక్కముగాగాని, లేక మనియార్డరు ద్వారాగాని పంపిన యెడల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ తెలంగాణ, ముషీరాబాదు హైదరాబాదు వారి కార్యాలయమునుండి కార్యాలయము పనిచేయు సమయములలో పొందగలరు ప్లానులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ తెలంగాణ, ముషీరాబాదు హైదరాబాదు వారి కార్యాలయములో కార్యాలయము పనిచేయు సమయములో ఇన్‌స్పెక్షన్ కొరకు దొరకగలవు.

హైదరాబాదు
తి. 14-6-62.

సం॥ (ఎమ్. వి. సూర్యప్రకాశం)
సూపరింటెండింగ్ ఇంజనీరు